**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:118 | ఆదివారం నవంబర్ 23 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## సీఎం మార్పు వార్తలు..

**వారిని కలిసేందుకే జైలుకెళ్లిన డీకే: కేంద్రమంత్రి**



- ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి , డిప్యూటి సీఎం డీకే శివకుమార్ పై తీవ్ర ఆరోపణలు చేశారు. డీకే, సిద్ధరామయ్య ఇద్దరూ తమ బలాలను నిరూపించుకోవడానికి ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడంలో మునిగిపోయారని అన్నారు.

2లో..

## జీ-20 సమ్మిట్‌లో..

## 'మెలోడీ' మూమెంట్



2లో..

- అంతర్జాతీయ వేదికలపై వారిద్దరూ కలుసుకొన్నప్పుడు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటుంటారు.
- ఆయా సందర్భాలకు సంబంధించిన దృశ్యాలు 'మెలోడీ ' పేరుతో నెట్టింట తెగ వైరల్ అవుతుంటాయి.
- దక్షిణాఫ్రికాలోని జొహన్నెస్‌బర్గ్‌లో శనివారం జరిగిన జీ20 దేశాల 20వ శిఖరాగ్ర సదస్సు కు ప్రపంచ దేశాల అధినేతలు హాజరయ్యారు.

## ఢిల్లీలో ప్రమాదకరంగా గాలి నాణ్యత..

**ఆంక్షలు కఠినతరం**



దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం సమస్య తీవ్రమైంది. శీతాకాలం కావడంతో పరిస్థితి మరింత దిగజారింది. కాలుష్య కారక సూక్ష్మ ధూళికణాల స్థాయిలు పెరుగుతున్నట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి విశ్లేషణలో తేలింది. దీంతో ఢిల్లీ అంతటా కాలుష్య నియంత్రణ చర్యలను మరింత కఠినతరం చేస్తున్నట్లు వాయునాణ్యత నిర్వహణ కమిషన్ ప్రకటించింది. గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) ప్రమాదకర స్థాయుల్లో క్షీణిస్తుండడంతో గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్-IIIని అమల్లోకి తెస్తున్నట్లు తెలిపింది.

# సేవే ధర్మం..ప్రేమే మార్గం





**తన సందేశాలతో బాబా పరివర్తన**
**లక్షల మందికి తాగునీటి వసతి సౌకర్యం**
**పేదలకు ఉచితంగా వైద్య సేవల కల్పన**
**సాయి శతజయంతి ఉత్సవాల్లో సిఎం చంద్రబాబు**
**పుట్టపర్తి,**

సత్యసాయి బాబా తన సందేశాలతో చాలామందిలో పరివర్తన తెచ్చారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పుట్టపర్తిలో శ్రీసత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. నీటి సమస్య లేకుండా బాబా అనేక ప్రాజెక్టులు నెలకొల్పారు. విరాళాల రూపంలో వచ్చిన నిధులను ప్రాజెక్టుల నిర్మాణానికి వినియోగించారు. అనేక గ్రామాల్లో లక్షల మందికి తాగునీరు అందించారు. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారు. సత్యసాయి ట్రస్టుకు లక్షల మంది వాలంటీర్లు ఉన్నారు. మానవ సేవే మాధవ సేవ అని నమ్మి సత్యసాయి ఆచరించారు. భగవాన్ సాయి సిద్ధాంతం ప్రపంచమంతా వ్యాపించింది. దాన్ని మనమంతా అర్థం చేసుకోవాలని చంద్రబాబు అన్నారు. లవ్ ఆల్.. సర్వ్ ఆల్, ఎప్పుడూ సేవ చేస్తూనే ఉండాలని... ఎవ్వరినీ నొప్పించకూడదు అనేది సత్యసాయి బాబా సిద్ధాంతమని చంద్రబాబు నాయుడు అన్నారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసా అనే ఈ ఐదు సూత్రాలను సత్యసాయి బాబా చెప్పేవారని గుర్తు చేశారు. సత్యసాయి బాబా చెప్పిన సిద్ధాంతాలు.. సూత్రాలను పాటిస్తే ప్రపంచం శాంతిగా ఉంటుందన్నారు. ఆంధ్రా, తమిళనాడు, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో తాగు నీటి సౌకర్యాన్ని కల్పించారని తెలిపారు. తాగు నీటి ప్రాజెక్టు కోసం అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టాలని సత్యసాయి బాబా భావించారన్నారు. కానీ ఆయన అభిప్రాయాన్ని తెలుసుకున్న భక్తులు... పెద్ద ఎత్తున విరాళాలు సేకరించి తాగు నీటి ప్రాజెక్టులకు నిధులను సమకూర్చారని ఆనాటి సంగతులను గుర్తుచేశారు. ఇప్పటికీ అదే స్ఫూర్తిని సత్యసాయి బాబా భక్తులు కొనసాగించడం తనకు సంతోషాన్ని ఇస్తోందన్నారు. సత్యసాయి బాబాతో తనకు మంచి అనుబంధం ఉందని సీఎం గుర్తుచేశారు. వివిధ ప్రాణాంతక రోగాల బారిన పడిన వారిని సత్యసాయి బాబా ట్రస్టు ఆదుకుంటోందని సీఎం పేర్కొన్నారు. మానవ సేవే... మాధవ సేవ అనే సిద్ధాంతాన్ని సత్యసాయి బాబా ట్రస్టు అమలు చేసి చూపిస్తోందన్నారు. శాంతికి బ్రాండ్ అంబాసిడర్ లాగా సత్యసాయి బాబా నిలుస్తారని చెప్పుకొచ్చారు. 7.50 లక్షల మంది వాలంటీర్లు సత్యసాయి బాబా ట్రస్టు ద్వారా సేవలందించారని... ఏ వ్యవస్థకు ఇంతటి శక్తి లేదన్నారు. ఇవాళ సత్యసాయి ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ ప్రోగ్రాం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఏమైనా ప్రకృతి వైపరీత్యాలు వస్తే సత్యసాయి బాబా స్ఫూర్తితో సేవలందిస్తారన్నారు. ధనవంతులు, పెద్ద ఉన్నతాధికారుల కుటుంబాలకు చెందిన పిల్లలను ప్రశాంతి నిలయానికి పంపి సేవా కార్యక్రమాలు చేయిస్తారన్నారు.

## విశ్వప్రేమకు ప్రతిరూపం సత్యసాయి

**సాయి బోధనలు లక్షల మందికి మార్గనిర్దేశనం**
**పుట్టపర్తి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము**



## గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై జీవో





2లో..

## ఏపీలో మరో 11 కార్పొరేషన్లకు ఛైర్మన్ల నియామకం



2లో..

## జల వనరులపై జగన్‌ది కపట ప్రేమ: మంత్రి నిమ్మల రామానాయుడు

- కృష్ణా ట్రైబ్యునల్ ఎదుట ప్రభుత్వ వాదనలపై జగన్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఏపీ జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు.
- ఐదేళ్లపాటు ప్రజలు అధికారం ఇచ్చినప్పుడు ఆయన ఎక్కడ నిద్రపోయారని ప్రశ్నించారు.

2లో..



## కుప్పంలో నారా భువనేశ్వరి పర్యటన.. గ్రామస్థులతో ముఖాముఖి


- కుప్పం గ్రామీణం: చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్టు ట్రస్టీ నారా భువనేశ్వరి శనివారం కుప్పం మండలంలో విస్తృతంగా పర్యటించారు.
- పెద్దవంకలోని చెక్ డ్యామ్‌లో బోటులో ప్రయాణించి శ్రీ కనకనాశమ్మ ఆలయానికి చేరుకున్నారు.
- అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో కాసేపు తమిళంలో మాట్లాడి అందరినీ ఆకట్టుకున్నారు.

2లో..

## భారీ భూ కుంభకోణంపై

**భాజపా ఎందుకు స్పందించటం లేదు: హరీశ్‌రావు**

- పారిశ్రామిక అవసరాల కోసం 50-60 ఏళ్ల కిందట కేటాయించిన భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు.



- హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

2లో..

## ఉప ఎన్నికలు వస్తే.. మళ్లీ పోటీ చేస్తా: కడియం శ్రీహరి

హనుమకొండ: ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై ఈ నెల 23వ తేదీలోపు సమాధానం ఇవ్వాలని స్పీకర్ నోటీసు ఇచ్చినట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.



2లో..

## శ్రీ అయ్యప్ప స్వామి 18 వ మహా పడిపూజలో పాల్గొన్న పన్నాల కొండల్ రెడ్డి

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.22)
జనసముద్రం న్యూస్



పోచారం మున్సిపాలిటీ చౌదరిగూడ గ్రామంలో కురుపాల విజయ్ ముదిరాజ్ ధనుష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి 18 మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి. ఈ పడిపూజ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమేష్,నాయకులు బైరి రాములు గౌడ్,పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్ రెడ్డి,సామల భాస్కర్ రెడ్డి,మెట్టు తిరుమల్ రెడ్డి,అయ్యప్ప స్వామి మాల ధరించిన స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కురుపాల విజయ్ గురుస్వామి మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవానికి విచ్చేసిన అయ్యప్ప భక్తులకు సివిల్ భక్తులకు మరియు కాలనీ ప్రజలకు ధన్యవాదములు అయ్యప్ప స్వామి ఆశీస్సులు గ్రామ ప్రజల అందరి పై ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

## మేడ్చల్ రూరల్ జిల్లా కార్యదర్శి విప్పర్ల హనుమాన్ జి ని సన్మానిచ్చిన మహిపాల్ రెడ్డి





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.22)
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ మేడ్చల్ రూరల్ జిల్లా కార్యదర్శిగా నియమితులైన విప్పర్ల హనుమాన్ జీ ని వారి నివాసంలో కలిసి అభినందనలు తెలియజేసిన బీజేపీ నాయకులు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉపాధ్యక్షులు పడిగం వీరేశం,గుండ్ల రామతీర్థ,మున్సిపల్ ప్రధాన కార్యదర్శి చెల్లక శ్రీధర్,మంగు రాధిక శ్రీనివాస్,కార్యదర్శి మడిపడిగే అంజయ్య,యువమోర్చ అధ్యక్షులు కొమ్మిడి విక్రాంత్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి సురేంద్ర,సీనియర్ నాయకులు ఎదుగాని శ్రీరాములు,పల్లె మధు,సోమసాని రమేష్,సారా శ్రీనివాస్ గౌడ్,శోభన్ బాబు,దేశం అభిమన్యు,కట్ట మధుసూదన్ రెడ్డి,గాడిల శశికాంత్ రెడ్డి,మోటే మధుసూదన్,మహిళా మోర్చ మాధవి,బూత్ అధ్యక్షులు కిరణ్,హర్ష తదితరులు పాల్గొన్నారు.

## పాడైన రోడ్లకు మరమ్మతు పనులు చేయించిన మున్సిపల్ కమిషనర్



**కృతజ్ఞలు తెలియజేసిన మాజీ వార్డు సభ్యులు భోజిరెడ్డి**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.22)
జనసముద్రం న్యూస్ పోచారం మున్సిపల్ పరిధిలోని చౌదరిగూడలో పలుచోట్ల ఇటీవల వర్షాలకు రోడ్లు దెబ్బతిన్నాయని వాటికి మరమ్మత్తు పనులు చేపట్టాలని గతంలో మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. శనివారం రోజున చౌదర్ గూడలో దెబ్బతిన్న రోడ్లను కాంక్రీట్ తో గుంతలను ప్యాచ్ వర్క్ మరమ్మత్తు పనులు చేయించినందుకు కమిషనర్ కు ధన్యవాదాలు తెలియజేసిన మాజీ వార్డు సభ్యులు భోజిరెడ్డి నర్సింగ్ ముదిరాజ్. ఈ కార్యక్రమంలో మంచాల కార్తీక్,యాదయ్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై జీవో

మొదటి పేజీ తరువాయి

గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వం జీవో విడుదల చేసింది. సర్పంచి, వార్డు సభ్యుల రిజర్వేషన్ల విధివిధానాలు ఖరారు చేస్తూ జీవో ఇచ్చింది. రిజర్వేషన్లు 50 శాతం మించకుండా మార్గదర్శకాలు జారీ చేసింది.
కులగణన ఆధారంగా వార్డు సభ్యుల ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. కులగణన ఆధారంగా బీసీలకు సర్పంచ్ పదవుల్లో రిజర్వేషన్లు ఇస్తున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు సర్పంచ్ పదవుల్లో రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. సర్పంచ్ పదవులకు రిజర్వేషన్లను ఆర్డీవోలు ఖరారు చేయనున్నారు. వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు ఖరారు చేయనున్నారు. రాజకీయ పార్టీల సమక్షంలో లాటరీ ద్వారా మహిళా రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు.

## ఏపీలో మరో 11 కార్పొరేషన్లకు ఛైర్మన్ల నియాకం

మొదటి పేజీ తరువాయి

ఏపీలో మరో 11 కార్పొరేషన్లకు రాష్ట్ర ప్రభుత్వం ఛైర్మన్లను నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.
పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా కల్యాణం శివశ్రీనివాసరావు
ఏపీ స్టేట్ అడ్వైజరీ బోర్డ్ ఆన్ ఛైల్డ్ లేబర్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా సత్యనారాయణ రాజు
ఏపీ అఫిషియల్ లాంగ్వేజ్ కమిషన్ ఛైర్మన్‌గా విక్రమ్
ఉర్దూ అకాడమీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా మౌలానా షిబిలీ
ఫిషర్‌మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ ఛైర్మన్‌గా రామ్‌ప్రసాద్
పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా మధుబాబు
స్టేట్ రెడ్డిక వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ ఛైర్మన్‌గా శంకర్‌రెడ్డి
కుర్ని, కరికాలభక్తుల వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా మిన్నప్ప
స్టేట్ షేక్, షీక్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ ఛైర్మన్‌గా ముక్తియార్
భట్రాజ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా వెంకటేశ్వరరాజు
పెరిక వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ ఛైర్మన్‌గా వీరభద్రరావు నియమితులయ్యారు.

## ఉప ఎన్నికలు వస్తే.. మళ్లీ పోటీ చేస్తా: కడియం శ్రీహరి

మొదటి పేజీ తరువాయి

ఈ నోటీసులపై మరింత సమయం కావాలని స్పీకర్‌ను కోరినట్లు పేర్కొన్నారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. స్పీకర్ ఇచ్చిన సమయంలోగా వివరణ ఇస్తానని వెల్లడించారు. స్పీకర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని చెప్పారు. "నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నాను. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి పెద్దఎత్తున అభివృద్ధి ఫలాలు అందుతున్నాయి. ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాను. కడియం శ్రీహరి భయపడడు. ఉప ఎన్నికలు వచ్చిన పక్షంలో కచ్చితంగా మళ్లీ పోటీ చేస్తా. ప్రజలు ఆశీర్వదిస్తారన్న నమ్మకం నాకు ఉంది" అని కడియం అన్నారు.

## జల వనరులపై జగన్‌ది కపట ప్రేమ: మంత్రి నిమ్మల రామానాయుడు

మొదటి పేజీ తరువాయి

కృష్ణా ట్రైబ్యునల్ ఎదుట ప్రభుత్వ వాదనలపై జగన్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఏపీ జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. ఐదేళ్లపాటు ప్రజలు అధికారం ఇచ్చినప్పుడు ఆయన ఎక్కడ నిద్రపోయారని ప్రశ్నించారు. జలవనరులపై ఇప్పుడు ప్రదర్శిస్తున్న కపట ప్రేమ అధికారంలో ఉన్నప్పుడు ఏమైందని మండిపడ్డారు. 2014లో రాష్ట్ర విభజన తర్వాత ఏపీ వాటాగా 512 టీఎంసీలు, తెలంగాణ వాటాగా 299 టీఎంసీలు వాడుకునే విధంగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడింది చంద్రబాబేనని గుర్తు చేశారు.
"2020లో అక్టోబర్‌లో అపెక్స్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఏపీ ప్రాజెక్టుల నీటి వాడకంపై పునఃసమీక్ష చేయాలని అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్ కోరారు. ఆ భేటీలో జగన్ మౌనంగా ఉండి రాష్ట్రానికి అన్యాయం చేశారు. కృష్ణా జలాల ట్రైబ్యునల్-2 గెజిట్ నోటిఫికేషన్ 2023లో విడుదలైంది. అంటే అపెక్స్ కౌన్సిల్ భేటీలో తీసుకున్న నిర్ణయం ఆమోదానికి మూడేళ్లు పట్టింది. భేటీ తర్వాత మూడేళ్లపాటు జగన్ పట్టించుకోలేదు. గెజిట్ నోటిఫికేషన్‌కు ముందే సుప్రీం కోర్టులో జగన్ ఎందుకు రిట్ పిటిషన్ దాఖలు చేయలేదు?
2023 అక్టోబర్ 6న గెజిట్ నోటిఫికేషన్ వచ్చిన రోజునే ప్రధానిని కలిసి రాష్ట్ర ప్రయోజనాలకు భంగం వాటిల్లుతోందని ఎందుకు అభ్యంతరం చెప్పలేదు? 2014-19 మధ్య కాలంలో రాయలసీమకు రూ.12 వేల కోట్లు ఖర్చు పెడితే.. 2019-24 మధ్య కాలంలో కేవలం 2వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి జగన్ దగా చేశారు. 5 ఏళ్లలో చేయలేని హంద్రీనీవా పనులకోసం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రూ.3860 కోట్లు ఖర్చు చేసింది. మండు వేసవిలోనూ రాయలసీమలోని జలాశయాలు జలకళతో ఉండటం చంద్రబాబు కృషికి నిదర్శనం" అని రామానాయుడు అన్నారు.

## దుమ్ము ధూళితో కుందారం గ్రామస్తుల నానాతిప్పలు

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 22:



జైపూర్ మండలంలోని కుందారం-శివారం ప్రధాన రహదారిలో దుమ్ము ధూళి కారణంగా నానా తిప్పలు పడుతూ నరకం చూస్తున్నామని కుందారం గ్రామస్తులు తెలిపారు. వేలాల నుండి వచ్చే ఇసుక లారీలను, గ్రీన్ ఫీల్డ్ హైవే మెగా కంపెనీ వాహనాలను శనివారం స్థానిక గ్రామస్తులు రోడ్డుపై నిలిపివేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రెండు నెలల క్రితం రోడ్డు భవనాల శాఖ వారు రోడ్డు మరమ్మతు పనులు చేపట్టినారని తెలిపారు. రెండు కిలోమీటర్ల మేర రోడ్డుపై తారును తొలగించి,వెట్‌మిక్స్‌తో నిర్మాణం చేపట్టి రహదారి పనులను సగంలో నిలిపి వేశారన్నారు. రహదారి పనులు చేపట్టకపోవడంతో వెట్ మిక్స్ పైనే రాక పోకలు సాగిస్తున్నారన్నారు. దీనితో వాహనదారులు, పంట పొలాల రైతులు, రోడ్డు పరిసర ప్రాంత నివాసులకు దుమ్ము ధూళితో తీవ్ర ఇబ్బంది కలుగుతుందన్నారు. వెట్‌మిక్స్ కూడా తడపక పోవడంతో ఏదైన వాహనం వెళితే దుమ్ము వెనుక ద్విచక్ర వాహనదారుల కళ్ళలో దుమ్ముపడి ఎదురుగా వస్తు న్న వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. పక్కన పంటలకు సైతం దుమ్ము కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రోడ్డు పరిసర ప్రాంతంలోని ఇళ్లలోకి దుమ్ము చొరబడి శ్వాస కోస వ్యాధులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే మెగా కంపెనీ వారు రోడ్డును తడుపుతామని మాట ఇవ్వడంతో రోడ్డుపై నుండి అడ్డుతప్పుకున్నారు. ఆర్ అండ్ బి అధికారులు త్వరగా రహదారి పనులు పూర్తి చేయలని కోరారు.

## జీ-20 సమ్మిట్‌లో.. 'మెలోడీ' మూమెంట్

మొదటి పేజీ తరువాయి

భారత్, ఇటలీ ప్రధానులు నరేంద్రమోదీ, జార్జియా మెలోనీ మంచి స్నేహితులు . అంతర్జాతీయ వేదికలపై వారిద్దరూ కలుసుకొన్నప్పుడు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటుంటారు. ఆయా సందర్భాలకు సంబంధించిన దృశ్యాలు 'మెలోడీ ' పేరుతో నెట్టింట తెగ వైరల్ అవుతుంటాయి. దక్షిణాఫ్రికాలోని జొహన్నెస్‌బర్గ్‌లో శనివారం జరిగిన జీ20 దేశాల 20వ శిఖరాగ్ర సదస్సు కు ప్రపంచ దేశాల అధినేతలు హాజరయ్యారు. సమావేశంలో పాల్గొనడానికి ముందు మోదీ, మెలోని ఎదురుపడడంతో వారు చిరనవ్వులు చిందిస్తూ.. ఆత్మీయంగా పలకరించుకున్నారు. దీనికి సంబంధించిన దృశ్యాలు మరోసారి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. 2023 డిసెంబరులో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని దుబాయ్ వేదికగా జరిగిన 'కాప్28' సదస్సు సందర్భంగా మొదటిసారి మోదీ, మెలోనీ సెల్ఫీ వైరల్ అయిన సంగతి తెలిసిందే. మోదీతో తీసుకున్న స్వీయ చిత్రాన్ని మెలోనీ ఎక్స్‌లో షేర్ చేశారు. దానికి మెలోడీ (ఇద్దరి పేర్లలోని అక్షరాలు కలిసేలా) అనే హ్యాష్‌ట్యాగ్‌ను జతచేశారు. అప్పటి నుంచి ఈ Melodi పదం ట్రెండ్ అయ్యింది. గతేడాది ఇటలీలో జరిగిన సదస్సులోనూ మెలోని మోదీతో తీసుకున్న సెల్ఫీని షేర్ చేశారు.
దేశానికి ఎంత చేయగలనో అంతా చేశా
సదస్సుకు ముందు దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా చేతులు జోడించి మోదీకి నమస్కరిస్తూ.. స్వాగతం పలికారు. జీ7 సదస్సు లో భాగంగా ప్రధాని మోదీ వరుస ద్వైపాక్షిక భేటీలతో బిజీబిజీగా గడిపారు. చైనా, ఇటలీ, బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా, జర్మనీ, జపాన్, ఆస్ట్రేలియా సహా పలు దేశాల అధినేతలతో విడివిడిగా సమావేశమయ్యారు. మోదీ ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో రక్షణ, అణు ఇంధనం సహా పలు రంగాల్లో పరస్పర సహకారం పెంపుపై చర్చించినట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది.

## సీఎం మార్పు వార్తలు..

### వారిని కలిసేందుకే జైలుకెళ్లిన డీకే: కేంద్రమంత్రి

మొదటి పేజీ తరువాయి

బెంగళూరు: కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై జోరుగా ఊహాగానాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి , డిప్యూటి సీఎం డీకే శివకుమార్ పై తీవ్ర ఆరోపణలు చేశారు. డీకే, సిద్ధరామయ్య ఇద్దరూ తమ బలాలను నిరూపించుకోవడానికి ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడంలో మునిగిపోయారని అన్నారు. అందులో భాగంగానే డీకే శుక్రవారం బెంగళూరు సెంట్రల్ జైలుకు వెళ్లి.. అక్కడున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వినయ్ కులకర్ణి, వీరేంద్ర పప్పీని కలిశారన్నారు. సీఎం పీఠం దక్కాలంటే ఎమ్మెల్యేల మద్దతు ఉండాలి కాబట్టి.. ఇన్ని రోజులు వారిని కలవని ఉపముఖ్యమంత్రి ఇప్పుడు జైలుకెళ్లి మరీ పలకరించారని జోషి అన్నారు.
"ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను రాజీనామా చేయాలని అడిగినప్పుడల్లా ఆయన ఎమ్మెల్యేలలో ఎంత మద్దతుందని శివకుమార్‌ను అడుగుతున్నారు. సీఎం పదవికి ఓటు వేసే సందర్భంలో ఎమ్మెల్యేల మద్దతు ఉపయోగపడుతుంది. అందుకే డీకే ఎక్కువమంది ఎమ్మెల్యేల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నాలలో బిజీగా ఉన్నారు" అని ప్రహ్లాద్ జోషి అన్నారు. ఆయన మాటలపై శివకుమార్ మద్దతుదారు, కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్.సి. బాలకృష్ణ స్పందిస్తూ..డీకేకు తన సొంత బలం, సామర్థ్యాలు ఉన్నాయన్నారు.
'ప్రజాస్వామ్యం అంటే ఇలా పనిచేయాలి'.. శశి థరూర్ ఆసక్తికర పోస్ట్
తనకున్న మద్దతును దిల్లీలో ప్రదర్శించడం లేదా గొడవలు సృష్టించడం వంటి అవసరం శివకుమార్‌కు లేదని.. ముఖ్యమంత్రి విషయంలో పార్టీ హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని ఎమ్మెల్యే బాలకృష్ణ పేర్కొన్నారు. సీఎం పదవి కోసం ఆయన ఏ ఎమ్మెల్యేనూ మద్దతు అడగలేదన్నారు. కాగా ఓ కార్యక్రమంలో పాల్గొనడానికి శుక్రవారం బెంగళూరులో వచ్చిన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే రాష్ట్ర రాజధానిలోనే ఉన్నారు. నేడు ఆయన సిద్ధరామయ్య, శివకుమార్‌లతో భేటీ కానున్నట్లు తెలుస్తోంది.

## భారీ భూ కుంభకోణంపై

### భాజపా ఎందుకు స్పందించటం లేదు: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

పారిశ్రామిక అవసరాల కోసం 50-60 ఏళ్ల కిందట కేటాయించిన భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.
" భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో.. అజామాబాద్ పారిశ్రామిక భూములను క్రమబద్ధీకరించినప్పుడు.. ఎస్ఆర్ఓ రేట్ల కంటే 100% నుంచి 200% అధికంగా వసూలు చేయాలని ఒక చట్టం చేశాం. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 30 శాతానికే అప్పగించాలని చూస్తోంది. 7 రోజుల్లో దరఖాస్తులు? 7 రోజుల్లో ఆమోదాలు? 45 రోజుల్లో పూర్తి క్రమబద్ధీకరణ? ఎవరికి లాభం చేకూర్చడానికి ఈ వేగవంతమైన ప్రక్రియ? రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు తీరని నష్టం చేస్తున్నారు. రూ.5లక్షల కోట్లు రావాల్సిన భూములకు కేవలం రూ.5వేల కోట్లు మాత్రమే ఎలా వస్తాయి? రెండు సంవత్సరాల బడ్జెట్‌కు సరిపడా నిధులు వచ్చే నిర్ణయాన్ని ఏకపక్షంగా ఎలా తీసుకుంటారు.
మంత్రిమండలి, అసెంబ్లీలో చర్చించకుండా ఎలా నిర్ణయం తీసుకుంటారు? రూ.లక్షల కోట్ల విలువైన భూములను ఆగమేఘాల మీద ఎలా అప్పగిస్తారు? రెండు నెలల్లోనే ప్రక్రియ అంతా పూర్తి చేయటం వెనుక కుట్ర ఏమిటి? భూములను బహిరంగ మార్కెట్‌లో వేలం వేస్తే.. రూ.5లక్షల కోట్లు వస్తాయి. ప్రభుత్వ అవసరాలకు కూడా భూమి లేకుండా ఎలా విక్రయిస్తున్నారు. కాలుష్య కారక పరిశ్రమలను మాత్రమే ఓఆర్ఆర్ అవతలకు పంపించాలనేది పాలసీ. కానీ, ఈ ప్రభుత్వం గ్రీన్ ఇండస్ట్రీలను కూడా బయటికి పంపిస్తోంది. 9,290 ఎకరాల భూముల ద్వారా కాంగ్రెస్ నేతలు జేబులు నింపుకొంటున్నారు. పరిశ్రమల కోసం ఇచ్చిన భూములను మల్టీపర్పస్ అవసరాలకు ఎలా అనుమతిస్తారు. భారీ కుంభకోణంపై కేంద్రంలోని భాజపా ఎందుకు స్పందించటం లేదు" అని హరీశ్‌రావు ప్రశ్నించారు.ద

## కుప్పంలో నారా భువనేశ్వరి పర్యటన.. గ్రామస్థులతో ముఖాముఖి

మొదటి పేజీ తరువాయి




కుప్పం గ్రామీణం: చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్టు ట్రస్టీ నారా భువనేశ్వరి శనివారం కుప్పం మండలంలో విస్తృతంగా పర్యటించారు. పెద్దవంకలోని చెక్ డ్యామ్‌లో బోటులో ప్రయాణించి శ్రీ కనకనాశమ్మ ఆలయానికి చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో కాసేపు తమిళంలో మాట్లాడి అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం నాయనూరు, దాసేగౌనూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో పాల్గొని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు.. కుప్పం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషిని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కడా పీడీ వికాస్ మర్మత్, తెదేపా మండల అధ్యక్షుడు రాజగోపాల్‌తో పాటు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో శనేశ్వర స్వామికి తిలతైలా అభిషేక పూజలు...

**●శ్రీ విశ్వవసు సంవత్సరం మార్గశిర మాసం శుక్ల పక్షం విదియ శనివారం నాడు**

జన సముద్రం న్యూస్ 22 నవంబర్
బిజినపల్లి మండలం




బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులచే తిలతైలా అభిషేకలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి. శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలోభక్తి పూర్వకంగా స్వామివారిని కొలవడం ఎంతో విశేష ఫలితం అన్నారు. భక్తులు ప్రతి మాసంలో శనివారం నాడు అష్టమి, నవమి, త్రయోదశి, చతుర్దశి, అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామిని పూజించిన విశేష ఫలితం ఉంటుందన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు, దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచే నిర్వహించారు. మహాగణపతి స్వామి వారికి ప్రత్యేకంగా విశేష ద్రవ్య అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, కమిటీ సభ్యులు రాజేష్, ప్రభాకరచారి, పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# భారతీయుల్లో దేశభక్తిని నింపిన గేయం 'వందేమాతరం

**●నిర్మల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు రితేష్ రాథోడ్**

**●సామూహిక గేయాలాపన వేడుకలో పాల్గొన్న రితేష్ రాథోడ్.**

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 22




స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్లాది మంది భారతీయుల్లో 'వందేమాతరం' గేయం దేశభక్తిని నింపిందని బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ అన్నారు. భారత జాతీయ గేయం వందేమాతరం 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా శనివారం ఖానాపూర్ పట్టణ కేంద్రంలో సామూహిక వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులతో కలిసి వందే మాతరం" గేయం సామూహిక గేయాలాపన వేడుకలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. బంకించంద్ర చటర్జీ జ్ఞాపకార్థం, యువతలో దేశభక్తిని పెంపొందించేందుకు వందేమాతర 150 సంవత్సరాల వేడుకలు దేశవ్యాప్తంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వందేమాతర గేయం స్ఫూర్తితో స్వాతంత్ర్యోద్యమం లో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ప్లవాకారులు పోరాటంచేశారని పేర్కొన్నారు. పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు ముఖ్య అతిథిగా ఎం ఈ ఓ సంధ్య రాణి పాల్గొనారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్ జిల్లా నాయకులు నల్ల రవీందర్ రెడ్డి, మాదిరే శ్రీను మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్ పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ కుమార్ సీనియర్ నాయకులు జి.కిషన్ రెడ్డి, పడిగేల అశోక్,పోల్సాని అనీల్ రావు, కొండవేణి రమేష్, జెట్టి సురేందర్,దాసరి శ్రీను,రాపెల్లి రవీందర్, ఎనగందుల నారాయణ,బొప్పరపు సత్యవతి, మేకలనరసయ్య, అడిదెల మహేష్,పుప్పాల పవన్, బత్తుల నారాయణ, కాలేరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# గొర్రెల పెంపకం దారుల సమస్యల పరిష్కారానికి పాటుపడండి

**●కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా
నవంబర్22



గొర్రెల పెంపకం దారుల కు వెన్నుదన్నుగా నిలుస్తూ కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా యూనియన్ తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలువాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.
కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం యూనియన్ నూతన కమిటీ చైర్మన్ భాష వేణి మల్లేష్ యాదవ్ తో పాటు సభ్యులు హైదరాబాదులో వెలిచాల రాజేందర్ రావు ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేందర్ రావ్ నూతనంగా ఎన్నికైన చైర్మన్ తో పాటు సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.
ఈ సందర్భంగా వెలిచాల రాజేంద్రరావు మాట్లాడుతూ గొర్రెల పెంపకం దారుల సంఘానికి ప్రభుత్వం నుంచి పథకాలు ఇతరత్రా నిధులు పెద్ద మొత్తంలో మంజూరు అయ్యేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గొర్ల పెంపకం దారుల సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు కరీంనగర్ జిల్లాకు పెద్ద సంఖ్యలో అందేలా సంబంధిత మంత్రి వాకటి శ్రీహరి తోనూ ప్రత్యేకంగా చర్చిస్తానని పేర్కొన్నారు. గొర్రెల పెంపకం దార్ల సమస్యల పరిష్కారానికి సహకార సంఘం చైర్మన్, సభ్యులు కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. మీ పరిధిలో పరిష్కారం కానీ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సంఘం నిబంధనలకు అనుకూలంగా బాధ్యత యుతంగా పనిచేస్తూ తెలంగాణ రాష్ట్రంలోనే అత్యుత్తమ సంఘంగా మంచి పేరు తీసుకురావాలని రాజేంద్రరావు సూచించారు. ఈ కార్యక్రమంలో గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం యూనియన్ నూతన కమిటీ చైర్మన్ భాష వేణి మల్లేష్ యాదవ్ తో పాటు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 3లక్షల రూపాయల LOC అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



జగిత్యాల నవంబర్ 21 జన సముద్రం జిల్లా ప్రతినిధి

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల తుంగురూ గ్రామానికి చెందిన ఉయ్యాల సుజాత అనారోగ్యం తో బాధపడుతూ నరాల సంబంధిత వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ఉండగా విషయాన్ని రంగంపేట నాయకులు డ్రైవర్ శేఖర్ ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా నిమ్స్ లో శస్త్ర చికిత్స నిమిత్తం 3 లక్షల రూపాయల LOC ని ఈరోజు సుజాత కు హైదరాబాద్ లో అందజేసిన జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్ LOC మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపిన సుజాత కుటుంబ సభ్యులు.

# కలెక్టర్ రాజర్షిషా కు సన్మానం చేసిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**●కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి**

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 22




: జల సంరక్షణలో ఆదర్శంగా నిలిచి ఇటీవల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా జాతీయ అవార్డు అందుకున్నా.సందర్భంగా శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో టిపిసిసి ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటూ జిల్లాకు గౌరవం తీసుకురావడం పట్ల సుగుణక్క హర్షం వ్యక్తం చేశారు.
ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని ప్రజాప్రయోజన కార్యక్రమాలు అమలు చేయాలని, జల సంరక్షణలో జిల్లా దేశానికి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ సునిల్ జాదవ్,మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్,సంతోష్ జాదవ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తడిసిన వెంకట్ రెడ్డి, మావల మండల మాజీ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు గౌతం, అలీమ్, కుదురుపాక సురేష్,వసీం, దత్తు, సముల ఖాన్, అప్సర్ ఖాన్ పాహిమ్ ఖాన్, అప్సర్ ఖాన్, రహిమాన్ ఖాన్, ఫెరోజ్ ఖాన్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నా సొంత ఇల్లు కల నిజమైంది

**●ఇందిరమ్మ ఇల్లు లబ్ది దారురాలు మండ సరోజన**

**●వీరనారాయణపూర్‌లో ఇందిరమ్మ ఇల్లు ముగ్గుతో ప్రారంభం**

ఎల్కతుర్తి నవంబర్ 22(జనసముద్రం)




ఎల్కతుర్తి మండలం, వీరనారాయణపూర్ గ్రామంలో శనివారం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు మండ సరోజన ఇంటి నిర్మాణానికి శుభారంభంగా ముగ్గు పోయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు సరోజన మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నా సొంత ఇల్లు కల నిజమైంది. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ కమిటీ, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు," అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా మండల కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బొల్లెపోగు రమేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్ రెడ్డి, ఎల్కతుర్తి సొసైటీ బ్యాంక్ మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు, శనిగరం వెంకటేష్, హుస్నాబాద్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుల్లూరి శ్రీధర్ రావు, మండ సుమన్ గౌడ్, మండ వెంకటేశ్వర్లు, నార్ల గిరి మొగిలి, నార్లగిరి నర్సింగం, మండ రాజయ్య, గౌడ సంఘం అధ్యక్షులు మండ సారంగం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మండ ఆనందం, పుల్లూరి నర్సింగరావు, చదిరం రాజు, చదిరం జ్యోతి, గ్రామ కార్యదర్శి శ్రీనాథ్, ఫీల్డ్ అసిస్టెంట్ సంపత్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లోక కవి, గాయకులు అందెశ్రీ సంస్మరణ సభ.




జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా నవంబర్22

అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సాంస్కృతిక సేన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కళాకారుల చే ఈ నెల 23 ఆదివారం రోజున వీణవంక మండల కేంద్రం బస్టాండు ఆవరణలో సాయంత్రం ఐదు గంటల నుండి కవి , గాయకులు, రచయిత అందెశ్రీ గారి సంతాప సభ నిర్వహించ బడును. ఇట్టి కార్యక్రమానికి తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షుడు మరియు తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులు చక్రాల రఘు, తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులు కవి, గాయకులు నేర్నాల కిషోర్, ప్రజా గాయకుడు గర్జన, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన కళాకారులు, హాజరవుతున్నారు.
కావున కవులు, కళాకారులు,రచయితలు, సాహితీ వేత్తలు, సాహితీ ప్రియులు, అందెశ్రీఅభిమానులు,కళాభిమానులు,కళాపోషకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,వీణవంక మండల ప్రజలు అందరూ హాజరై ఈ సభను విజయవంతం చేయాలని గోనెల సమ్మన్న పిలుపునిచ్చినారు.
మీరు సంప్రదించవలసిన నెంబర్లు
మీ గోనెల సమ్మన్న ముదిరాజ్.
అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు,
కవి,గాయకులు %ъ% టిపిసిసి సాంస్కృతిక సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు.
9908440540
8688129272.
అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్.
9989737010.

# ఇందిరమ్మ బాటలో మహిళా సంక్షేమం...

- రాష్ట్రవ్యాప్తంగా కోటి మందికి ఇందిరమ్మ చీరలు పంపిణీ..
- బయ్యారంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన ఇల్లందు శాసనసభ్యులు..

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 22





మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో స్థానిక క్రీడా మైదానంలో ఏర్పాటుచేసిన ఉచిత ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి హాజరై మహిళ స్వయం సహాయక సంఘాల సభ్యులకు, మహిళ సోదరసోదరీమణులకు ఈరోజు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు.అలాగే బయ్యారం మండలానికి చెందిన 29 మంది పేద ప్రజలకు వైద్యం ఖర్చులు భారం కాకుండా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు సన్న బియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు, సన్న వడ్లకు బోనస్, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు, ఉచిత ఇందిరమ్మ చీరలు అందిస్తుందని తెలిపారు అలాగే బయ్యారం మండలానికి రైతుల అవసరాల కోసం నూతన గృహ నిర్మాణాల కోసం మూడు సబ్ స్టేషన్లు మంజూరు చేసిందని, అలాగే బయ్యారం పెద్ద చెరువుకు సీతారామ ప్రాజెక్టు నీళ్లు తీసుకువచ్చేందుకు ఆలోచన చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం మాటల ప్రభుత్వం మాది చేతుల ప్రభుత్వమని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీ తరఫున మండల వ్యాప్తంగా పోటీ చేయబోయే అన్నీ సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసి అభ్యర్థులను గెలిపించుకోవాలని తెలిపారు.

అనంతరం పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గంధంపల్లి - కొత్తపేట వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని మరియు కట్టుగూడెం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులందరూ వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సన్నరకం"ఏ" గ్రేడ్ రూ 2389/-,కామన్ గ్రేడ్ రూ 2369/- ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, సన్నాలకు 500/- బోనస్ ఇస్తుందని తెలియజేశారు. అలాగే సెంటర్ ఇన్చార్జిలందరూ ధాన్యం కొనుగోలు చేసే సమయంలో ముందస్తుగా టార్పాలిన్ల ను అందుబాటులో ఉంచుకోవాలని, సెంటర్ లలో కనీస వసతులు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, బయ్యారం మండల పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి భుక్యా ప్రవిణ్ నాయక్, రాసమల్ల నాగేశ్వరావు,ఐకేపీ డీపీఎం శ్రీకాంత్, మహిళ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపల్లి నిర్మల, ఎస్సై. మెహబూబి,ఏపీఎం సుభాష్, తిరుమల శ్రీ, స్వయం సహయక సంఘాల మండల అధ్యక్షురాలు నిర్మల, నాయకులు బరిగెల ఉపేందర్,చెరుకుపల్లి నర్సయ్య, పగడాల శ్రీను,కేస ఉపేందర్, గుగులోత్ మంగిలాల్, భుక్యా రవి నాయక్,మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# "ఒత్తిడిలను అధిగమిస్తేనే గొప్ప జీవితం

- బాలికల కళాశాలలో హెల్ప్ ప్రోగ్రాం
- ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 22





మహబూబాబాద్ లో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో "హెల్ప్" (హోర్ఫుల్నెస్ ఎక్స్పీరియన్స్ లైవ్స్ పొటెన్షియల్) ప్రోగ్రాముసు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం అధ్యక్షత వహించగా రావుల యాదగిరి స్కూల్ అసిస్టెంట్ మాస్టర్ ట్రైనర్ అతిథులుగా విచ్చేసి విద్యార్థులకు సైకాలజీ పై తరగతి నిర్వహించారు.

ప్రిన్సిపల్ సదానందం మాట్లాడుతూ.. పరీక్షల సమయంలో విద్యార్థులు మానసిక ఒత్తులకు లోనవుతున్నారని, తెలిసిన విషయాన్ని కూడా రాయలేక, చదివిన విషయాన్ని గుర్తు రాక ఇబ్బందులతో చాలామంది పరీక్షల నుండి విరమించుకొని డ్రాప్ అవుట్ గా మారుతున్నారని విద్యార్థులకు పరీక్షలు అంటే భయం లేకుండా స్వేచ్ఛగా రాసే మానసిక స్థితి రావాలంటే ఇలాంటి హెల్ప్ ప్రోగ్రాములు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రావుల యాదగిరి మాట్లాడుతూ వ్యక్తి జీవితంలో మార్పు అనేది సహజం. ఆ మార్పు జరిగినప్పుడు మనలో జరిగే ఒత్తిడి లను అధిగమించినప్పుడే గొప్ప స్థితికి ఎదుగుతామని, మనం వినే ప్రతి విషయం హృదయంలోకి చేర్చుకొని పోయేలా ప్రాక్టీస్ చేయాలి, వస్తువులో ఉన్న గొప్పదనాన్ని గుర్తిస్తాం కానీ మనిషిలో ఉన్న అంతర్గత శక్తిని మాత్రం గుర్తించలేం, ప్రతిరోజు మనిషి దాదాపు 60 వేల ఆలోచనలను తెచ్చుకుంటాడని అందులో అవసరమైనవి మాత్రమే మన జీవితానికి ఉపయోగించుకోవాలని ,అవసరము లేని వాటిని వదిలేయాలని ,ఈ ప్రక్రియనే" క్లీనింగ్ ఆఫ్ బాడీ" అంటారని అన్నారు. భౌతిక శరీరానికి అంతర్గత అవయవాలకు కనెక్ట్ దీని లక్ష్యం ,ప్రతి మనిషి ఎలాగైతే అమ్మతో అనుసంధానించబడినప్పుడు సంతోషపడతామో అలాగే ప్రతిరోజు లైఫ్ ఫోర్స్ తో అనుసంధానించబడినప్పుడు మాత్రమే గొప్ప వ్యక్తులుగా ఎదుగుతామని అన్నారు .పరీక్షల గురించి విద్యార్థులు ఎప్పుడు ఒత్తిడికి గురికావద్దు, ఒక పద్ధతి ప్రణాళిక ప్రకారంగా అమలుపరచుకుంటూ వెళితే విజయం సాధ్యమేనని అన్నారు. ప్రతి విద్యార్థి ఒత్తిడి నుంచి బయట పడాలని తమలో ఉన్న అంతర్గతంగా నిర్మితమైన కౌశల్యాలను బహిర్గతం చేయాలని ఆ వైపుగా విద్యార్థి యువత ఆలోచించి తమ జీవితాలలో వెలుగులు నింపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు జె స్వాతి ,చొప్పరి శ్రీనివాస్ ,స్టూడెంట్ కౌన్సిలర్ బి శ్రీను, సీనియర్ అధ్యాపకులు సాదిక్ అలీ,కుమార్, పర్వీన్ బేగం, రవి కిరణ్ ,రియాజ్, సురేందర్ ,నవీన్ ,కిరణ్ కుమార్, భార్గవి, సరిత, స్వరూప ,సృజన, పూర్ణిమ, శ్రవణ్ కుమార్ ,రవి, భాగ్యలక్ష్మి, లక్ష్మి ,కళావతి, సత్యనారాయణ పాల్గొన్నారు

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.22) జనసముద్రం న్యూస్





బీబీనగర్ మండల పరిధిలోని ఎర్రబెట్టి తండాలో నూతన వాటర్ ఫిల్టర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ముగ్ధంపల్లి గ్రామంలో 50 లక్షలు హెచ్ఎండిఏ నిధులు ఎస్సీ సబ్ ప్లాంట్ 5 లక్షల నిధులతో,గొల్లగూడెం గ్రామంలో 30 లక్షలు హెచ్ఎండిఏ నిధులతో,రావిపహాడ్ గ్రామంలో40లక్షలు హెచ్ఎండిఏ నిధులు ఎస్సీ సబ్ ప్లాంట్ 4లక్షల నిధులతో,రావిపహాడ్ తండా గ్రామంలో 20 లక్షల హెచ్ఎండిఏ నిధులతో,మాదారం గ్రామంలో 30లక్షల హెచ్ఎండిఏ నిధులతో పలు అభివృధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,మండల పెద్దలు గడ్డం బాల్ రెడ్డి,పిఏసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,మాజీ ఎంపిటిసి సభ్యులు మన్నే బాలరాజ్,యువజన కాంగ్రెస్ నాయకులు బద్ధం వాసు దేవరెడ్డి,నిఖిల్ రెడ్డి మరియు మండల,వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు,వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 22:



మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని శనివారం రోజున నిర్వహించారు.మహిళ సమాఖ్య సభ్యులందరికీ మంచిర్యాల జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డి ఆర్ డి ఓ కిషన్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా తహసిల్దార్ వనజా రెడ్డి, ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ రెక్కుల శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫయాజ్, మండల నాయకులతో మహిళలకు చీరలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య ఎమ్మెస్ ఓబి లు వెన్నెల, గ్రామ సంఘం ఓబీలు, సీసీలు, వివో ఏలు మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# మైనంపల్లి చేతుల మీదుగా మల్కాజిగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ..

- వట్టిపల్లి యాదమ్మ అమృత ధార ట్రస్ట్ సేవలు అభినందనీయం :మాజీ మైనంపల్లి హనుమంతరావు



మేడ్చల్ మల్కాజిగిరి, 22 నవంబర్: జనసముద్రం న్యూస్

వట్టిపల్లి యాదమ్మ అమృత ధార ట్రస్ట్ సేవలు అభినందనీయం అని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనాంపల్లి హనుమంతరావు అన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు కీర్తిశేషులు నరేష్ 37వ జయంతి సందర్భంగా వై వి ఎం ఎల్ అమృత ధార ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం మల్కాజిగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మైనంపల్లి హనుమంతరావు హాజరై రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేస్తున్న సంస్థ వైస్ చైర్మన్ మనోహర్, వారి కుటుంబ సభ్యులను మైనంపల్లి అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మునుముందు ఇంకా చేయాలని మంచి పని చేసే వారికి అంత మంచి జరుగుతుందని ప్రోత్సహించారు.

# పంచాయతీల వార్డ్ లలో మహిళలకు కేటాయించే స్థానాలను డ్రా ద్వారా ఖరారు చేస్తున్న మధిర మండల పరిషత్ అధికారి బి. వెంకటేశ్వర్లు.

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...



పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల నేతలు

మధిర మండల పరిషత్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో గ్రామ పంచాయతీ ఎన్నికలలో మధిర మండలంలోని గ్రామ పంచాయతీల వార్డ్ లలో మహిళలకు కేటాయించే స్థానాలను డ్రా ద్వారా ఖరారు చేస్తున్న మధిర మండల పరిషత్ అధికారి బి. వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మల్లాది హనుమంత రావు, మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మార్నీడి పుల్లారావు, టీ.ఆర్.ఎస్. పార్టీ మండల సెక్రటరీ బొగ్గుల భాస్కర రెడ్డి, సీపీఎం పార్టీ డివిజన్ నాయకులు మంద సైదులు మరియు బీజేపీ నాయకులు వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం,ఎంపీ చామల

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.22)





జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నూతన భవనాన్ని ప్రారంభించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతురావు, అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, డాక్టర్లు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ,మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,పంజాల రామాంజనేయులు గౌడ్,పోత్నక్ ప్రమోద్ కుమార్,జిల్లా నాయకులు పోటోల్ల శ్యామ్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ గడ్డం బాల కృష్ణ గౌడ్,సీనియర్ నాయకులు గడ్డం బాల్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తి రెడ్డి,పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,మాజీ ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి,పంజాల వెంకటేష్ గౌడ్,మన్నే బాల్ రాజ్,యువజన కాంగ్రెస్ నాయకులు గూడూరు నిఖిల్ రెడ్డి,బద్దం వాసుదేవ రెడ్డి,కొలను నిఖిల్ రెడ్డి,బీబీనగర్ మండల కాంగ్రెస్ పెద్దలు,ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ సంపదను కార్పోరేట్ సంస్థలకు దోచి పెట్టడం కోసమే ఆదివాసీలను, మావోయిస్టులను పట్టుకొని కాల్చి చంపుతు న్న బీ జే పీ మోడీ ప్రభుత్వం

- సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ మండల వెంకన్న

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 22




మహబూబాబాద్ పట్టణ పరిధిలో ప్రజల కష్టార్జితం అయినట్టి కోట్లాది రూపాయల విలువైన ఖనిజ సంపదను మోడీ కి అత్యంత సహచరులలైన కార్పోరేట్ శక్తులు అంబానీ,అదానీ లాంటి వాళ్లకు దోచిపెట్టడంలో భాగమే అమిత్ షా నాయకత్వంలో ఆదివాసీలను, మావోయిస్టులను పట్టుకొని కాల్చి చంపుతున్నారని ఇది దేశ,ప్రజా ద్రోహమని,వెంటనే మనుషులను చంపే ఆపరేషన్ కగార్ ను,బూటకపు ఎన్ కౌంటర్ లను ఆపివేయాలని సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ మండల వెంకన్న డిమాండ్ చేశారు. మహబూబాబాద్ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ముందు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ పిలుపు లో భాగంగా బూటకపు ఎన్ కౌంటర్ లను,ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా కామ్రేడ్ మండల వెంకన్న తెలంగాణ ప్రజా ఫంట్ బాధ్యులు కిషన్ నాయక్ లు మాట్లాడుతూ,ఆదివాసీ బిడ్డలను,మావోయిస్టులను పట్టుకొని కాల్చి చంపుతున్న పరిస్థితులలో అడవిలో పక్షులు,జంతు జీవరాశులు దుక్కిస్తున్నాయని,మోడీ అమిత్ షా లకు మాత్రం ఏ కోశానా మానవత్వం లేకుండా మారణకాండ ను కొనసాగించడం దుర్మార్గమైనదని,ఇది ఆటవిక చర్య కంటే దారుణమైనదని అన్నారు.

మోడీ, అమిత్ షా లు అప్రజాస్వామిక చర్యలను తీవ్రంగా ఖండిస్తూ ముందుకు రావాలని ప్రజలకు,ప్రజాస్వామిక వాదులకు,మేధావులకు విద్యార్థి యువతరానికి విజ్ఞప్తి చేశారు

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ లింగన్న చారి హరీష్ డివిజన్ నాయకులు సామ పాపయ్య వివిధ ప్రజా సంఘాల నాయకులు మునిత ఏకాంబరం ముత్తయ్య సునీత యాకూబ్ బి భావుసింగ్ శ్రీను షాబుద్దీన్ పుష్పతదితరులు పాల్గొన్నారు.

## రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను నిలిపివేయాలని

- బొంతు రాంబాబు
- రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి.

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర నవంబర్ 22,






మధిర స్థానిక వ్యవసాయ మార్కెట్ ఎదుట కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు కార్మిక వ్యతిరేక చట్టాలు అమలును వ్యతిరేకిస్తూ తెలంగాణ రైతు సంఘం సిఐటియు మరియు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి రైతుల కార్మికుల హక్కులను హరిస్తూ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ సాధారణ ప్రజల యొక్క ఆర్థిక పరిస్థితులను రోజురోజుకు దిగజారుస్తూ కార్మిక వర్గానికి అండగా ఉండే కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి కార్మికులను యజమానులు దగ్గర హక్కుల కోసం బిక్షం ఎత్తుకునేలా కుట్ర జరుగుతోందని అన్నారు. కార్మిక వర్గం రైతాంగం వ్యవసాయ కూలీలు సంఘటితంగా పోరాడి తమ హక్కులు పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం నరసింహారావు మాట్లాడుతూ పేద ప్రజలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న చట్టాలను వెంటనే రద్దు చేసి కార్మిక వర్గానికి రైతాంగానికి హక్కులు కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ కార్యదర్శి పాపినేని రామ నరసయ్య జిల్లా ఉపాధ్యక్షులు తేలపోలు రాధాకృష్ణ సంఘ నాయకులు మంద సైదులు రైతు సంఘం మండల కార్యదర్శి మందడపు ఉపేంద్ర రావు సిఐటియు జిల్లా నాయకులు పడకండి మురళి కన్వీనర్ అన్నం వెంకయ్య నామాల శ్రీను నాయుడు శ్రీరాములు బాజినేని వెంకట నరసయ్య పెంటి వెంకట్రావు మరియు కార్మిక సంఘా రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు

## జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ సీనియర్ పురుషుల ఎంపిక పోటీలు

జగిత్యాల నవంబర్ 21 జన సముద్రం జిల్లా ప్రతినిధి



జగిత్యాల జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాబితాపూర్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో సీనియర్ పురుషుల సాఫ్ట్ బాల్ ఎంపిక పోటీలు నిర్వహించడం జరిగిందని,జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ చెన్ను వెంకటేష్ తెలిపారు.ఇందులో ఎంపిక చేయబడిన క్రీడాకారులు ఈనెల 28 నుండి 30 వ తేదీ వరకు ఆదిలాబాద్ జిల్లాలో జరిగే 12వ సీనియర్ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు.ఎంపిక పోటీలకు ముఖ్య అతిథిగా శ్రీ చైతన్య,KGR పాఠశాలల డైరెక్టర్ క్యాతం గోవర్ధన్ రెడ్డి విచ్చేసి క్రీడాకారులను పరిచయం చేసుకొని రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ క్యాతం గంగారెడ్డి, ప్రిన్సిపాల్ పూర్ణ చందర్, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఉపాధి కల్పిస్తానని మోసం చేసిన ఘనడు., తాను మోసపోయి మరి కొందరిని మోసం చేసిన నిందితుడు.



జన సముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (నవంబర్22)

దుబాయ్ లో ఉద్యోగం ఇప్పిస్తానని టోకరా...

ఏపీలోని కాకినాడకు చెందిన కెవిన్ ఎడ్విన్ అరెస్ట్జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలానికి చెందిన వ్యక్తి ఫిర్యాదు. రంగంలోకి దిగి నిందితుడిని పట్టుకున్న పోలీసులు., నిందితుని బ్యాంకు అకౌంట్లు ఫ్రీజ్, క్రెడిట్, డెబిట్ కార్డులు స్వాధీనం

## యూనిటీ మార్చ్ కి కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి ఎంపికైన నరెడ్ల ప్రవీణ్ రెడ్డి



జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా నవంబర్22

ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా దేశమంతటా భారత ప్రభుత్వం సంవత్సరం పాటు ఉత్సవాలు నిర్వహిస్తుంది.దీనిలో భాగంగా భారత ప్రభుత్వం దేశం నలుమూలల నుండి ఎంపిక చేసిన యువ ప్రతినిధులతో ఈ నెల నవంబర్ 23 నుంచి నవంబర్ 30 వరకు వారం రోజుల పాటు యూనిటీ మార్చ్ పేరుతో పాదయాత్ర నిర్వహిస్తుంది.

ఈ కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి హుజురాబాద్ మండలం, చిన్నపాపయ్య పల్లె గ్రామానికి చెందిన యువ నాయకుడు నరెడ్ల ప్రవీణ్ రెడ్డి ఎంపిక కావడం జరిగింది.గతంలో నరెడ్ల ప్రవీణ్ రెడ్డి విద్యార్థి నాయకునిగా విద్యార్థుల సమస్యలపై ఉద్యమించి,ప్రస్తుతం యువమోర్చాలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నాడు.ఈ సందర్భంగా నరెడ్ల ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ 23 నవంబర్ న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ నుంచి ఈ యాత్ర ప్రారంభమైనాగపూర్,ఇండోర్ మీదుగా గుజరాత్ లోని ఐక్యతా విగ్రహం(స్టాచ్యూ ఆఫ్ యూనిటీ) వరకు వేలాదిమందితో ఐక్యతా యాత్ర ముగుస్తుందని తెలిపారు.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ముక్కలుగా ఉన్న దేశాన్ని,562 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని,వారి స్పూర్తితో దేశమంతా ఐక్యతగా ఉండాలని,వారి అడుగుజాడల్లో నడవాలని అన్నారు.గుజరాత్ లో జరిగే ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యి ఐక్యతా సందేశాన్ని దేశప్రజలకు ఇస్తారని తెలిపారు..

భారత ప్రభుత్వం తరపున కరీంనగర్ జిల్లా నుంచి యూనిటీ మార్చ్ కి ఎంపిక చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ కి,బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డికి,ఇతర పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

## డ్వాక్రా గ్రూపు మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 22



ఖానాపూర్ నియోజకవర్గం లోని జన్నారం మండల పట్టణ కేంద్రంలోని రైతువేదిక లో శనివారం రోజున డ్వాక్రా గ్రూప్ మహిళలకు ఇందిరమ్మ చీరలను ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధిలో మహిళలు ఎప్పుడు ముందుండాలని వారు కొనియాడారు. రానున్న రోజుల్లో డ్వాక్రా గ్రూప్ మహిళలను మరింత అత్యున్నత స్థాయిలో నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డ్వాక్రా గ్రూప్ మహిళలు పట్టణ ప్రజలు కాంగ్రెస్ మండల జిల్లా నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ హాజరైన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.22)





జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,రాఘవపురం మాజీ సర్పంచ్ బండారి ఆగమయ్యగౌడ్,కుమారుడు కిషోర్ గౌడ్ ఇరువురి 18వ (పదునెట్టాంబడి ) అయ్యప్ప స్వామి మహా పడిపూజకు హాజరై,తీర్థప్రసాదాలు స్వీకరించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,పంజాల రామాంజనేయులు గౌడ్,పోత్నక్ ప్రమోద్ కుమార్,జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,మండల పెద్దలు గడ్డం బాల్ రెడ్డి,సంధిగారి బసవయ్య,పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,మాజీ ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి,పంజాల వెంకటేష్ గౌడ్,మన్నే బాలరాజు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల పెద్దయ్య గౌడ్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గూడూరు నిఖిల్ రెడ్డి,లోకదాసు ఉప్పలయ్య,సోమ ముత్యాలు,యువజన కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి,మరియు కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు,అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తుమ్మనపల్లె గ్రామంలో అధ్యాత్మిక శోభ

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా నవంబర్22

హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గ్రామంలోని శ్రీ శివ పంచాయతన పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న ధ్వజస్తంభ, శిఖర యంత్ర ప్రతిష్ట, శాంతి కళ్యాణం కార్యక్రమాలలో భాగంగా రెండో రోజు శనివారం గ్రామం మొత్తం 'హనుమాన్' నామస్మరణతో మార్మోగింది. స్వామివారి నామ ఘోషతో భక్తులు పులకించిపోయారు. ఆలయ ప్రధాన అర్చకుడు రాఘవాచార్య పర్యవేక్షణలో వేద పండితులు చెరుకుపల్లి నిఖిలాచార్య, సుజిత్ కుమార్ చార్యులు, సముద్రాల గోపాలకృష్ణ మాచార్యులు, హర్షవర్ధనాచార్యులు తదితరులు వేద మంత్రోచ్ఛారణల మధ్య ఈ కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కుమారస్వామి, మాజీ సర్పంచులు ప్రతాపరెడ్డి, శ్రీనివాసరెడ్డి, భాస్కర్, మాజీ ఎంపిటిసిలు రాజేశ్వర్ రెడ్డి, రామ్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్, గ్రామస్తులు తిరుపతి రెడ్డి, చిరంజీవి రెడ్డి, వాసుదేవ రెడ్డి, బాబురెడ్డి సహా అధిక సంఖ్యలో భక్తులు, ప్రముఖులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. దేవాలయ ప్రాంగణం భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణాన్ని ప్రతిబింబించింది.

## అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయంలో వినతి

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 22







అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో శనివారం జన్నారం మండలంలోని బస్టాండ్ సమీపంలో నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ఇండ్లు లేని నిరుపేదలు భారీ ర్యాలీ నిర్వహించి తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతావత్ రాందాస్ మాట్లాడుతూ జన్నారం మండలంలోని 72 73 74 లో గల మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని అర్హులైన పేదలందరికీ ఇండ్లు కట్టుకోవడానికి మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ధారంగుల ఎల్లయ్య. ఉపాధ్యక్షులు ఏనుముల నరసయ్య. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు కుటికెల శంకర్ . ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ డిఎస్ఓ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వాగ్మారే సంభాజీ . గణేష్. గ్రామీణ పేదల సంఘం నాయకులు బోడ కిషన్. రాజమౌళి. మహిళా సంఘం నాయకురాలు సంధ్య వనిత ఇండ్లు లేని నిరు పేదలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుని అండదండలతో బెదిరింపులకు పాల్పడుతున్న విలేకరులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన- ఇందిరమ్మ ఇంటి నిర్మాణ

**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...**

గతంలో ఆరోపణలు ఎదుర్కొన్న ప్రభుత్వ ఉపాధ్యాయుడులివామ్మో అంటున్న ప్రజలు.. గ్రామంలో ఒక సమస్య విషయంలో ఒక యువకునితో ఇవి చేతులు కాదు కాళ్ళు అని చేతులు పట్టుకున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు మధిర మండలం, ఒక గ్రామం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేసి బదిలీ పై జూలూరుపాడు మండలం, లో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ, ప్రస్తుతం ఒక గ్రామంలో (బీసీ) మహిళకి ఇంది రమ్మ ఇల్లు కట్టుటకు పూర్తి బాధ్యతలు తనే నిర్వహిస్తూ ఇంటి నిర్మాణానికి సంబంధించిన కాంట్రాక్ట్ మేస్త్రి గారికి మూడు లక్షలకు ఒప్పంద పత్రం (ప్రభుత్వ ఉపాధ్యాయుడే ఆ గ్రామం లో) స్వదస్తూరిగా రాయడం జరిగింది. ఇంటి నిర్మాణం కూడా స్లాబ్ వేయటం, ప్రహరీ గోడలు కట్టడం జరిగింది. పని మొత్తం మీద.. గదుల ప్లాస్టింగు, ఫ్లోరింగ్, బాత్ రూము కడితే పని పూర్తి అవుతుంది కానీ ఇంటి యజమాని అయిన మహిళతో మీరు ఇల్లు కట్టనవసరం లేదు మేము వేరే వాళ్ళతో కట్టించుకుంటాము అని ఆ మేస్త్రి పై యజమాని అయిన ఆ మహిళతో సుమారు 7 రోజుల క్రితం




ప్రభుత్వ ఉపాధ్యాయుడు కేసు పెట్టించడం జరిగింది. కేసు తాలుకా సిఐ గారు పిలిపించి ఈ విషయం గురించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఒక సారి పెద్దలు, యూనియన్లులో మాట్లాడుకోనీ రండి అని చెప్పడం జరిగింది. దీనికిగాను ఉపాధ్యాయుడు స్టేషన్కు రాకుండా ఇద్దరు విలేకరల్ని పంపించడం జరిగింది. ఆ విలేకరులు కూడా యూనియన్ లో మాట్లాడద%శీ% రండి మాకు యూనియన్ వాళ్ళు తెలుసు మేమే యూనియన్ వాళ్ళను పిలిపిస్తాము రేపు మాట్లాడదాం అని అన్నారు విలేకర్లు గదా అని మర్యాద ఇచ్చాము మరుసటి రోజు నుండి యూనియన్ వాళ్ళు వద్దు ఎవరూ.. వద్దు మనమే.. మాట్లాడుకుందాం.. ఇలాంటివి మేము ఎన్నో చేశాము రండి.. అంటూ ఫోన్ చేశారు. యూనియన్ వాళ్ళు లేకుండా మేము మాట్లాడడానికి రాము అని మేస్త్రి అనడం జరిగింది. మీరే మా గ్రామం రండి మా గ్రామం లో కూడా తాపీ మేస్త్రిలు ఉన్నారు మాట్లాడుకుందాం అని మేస్త్రి అన్నారు. దీనికి కూడా విలేకరులు ఇరువురు ఒప్పుకొనలేదు సుమారు పది రోజులు సమయం గడిచినది మరలా (21/11/25)రోజు పోలీస్ వారితో స్టేషన్కి రమ్మని మేస్త్రిని పిలిపించడం జరిగింది. సాయంత్రం స్టేషన్కు వచ్చిన మేస్త్రిని స్టేషన్ నుండి బయటకు తీసుకొని వచ్చి మేము చెప్పింది విను, నువ్వు చాలా ఇబ్బంది పడతావు, మేము ఇలాంటివి చాలా చేసినాము, జాగ్రత్త మరి, నీ ఇష్టం అని బెదిరింపుగా మాట్లాడినారు . ఈ బెదిరింపులకు కారణం ప్రభుత్వ ఉపాధ్యాయుడు. బెదిరింపులకు పాల్పడిన విలేకర్లపై కఠిన చర్య తీసుకోమని మధిర టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. విచారణ చేస్తామన్న పోలీస్ వారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితోనే దేశం ఐక్యత

**•నేటి కార్యక్రమ ముఖ్య అతిథి మహారాష్ట్ర రాజ్యసభ సభ్యులు డాక్టర్ అనిల్ సుక్దేవరావు బోండేబి**

**మహబూబాబాద్ జిల్లా. ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 22**

మహబూబాబాద్ జిల్లా. ఎన్టీఆర్ స్టేడియంలో సర్దార్ఏ150 యూనిటీ మార్చ్ ను ప్రారంభించిన మహారాష్ట్ర ఎంపీ, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితోనే దేశం నేటికీ ఐక్యతతో ఉందని మహారాష్ట్ర రాజ్యసభ సభ్యులు అనిల్ సుక్దేవరావు బోండే అన్నారు. మహబూబాబాద్ జిల్లా.ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మై భారత్, ఎన్ఎస్ఎస్, ఎన్సిసి సంస్థల ఆధ్వర్యంలో సర్దార్ఏ150 ఐక్యత పాదయాత్రను ఎన్టీఆర్ స్టేడియం నుండి కోర్టు సెంటర్ వరకు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి రాజ్యసభ సభ్యులు అనిల్ సుగ్దేరావు బొండే, కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, పూలమాలవేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.






ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ భారతదేశ భిన్నత్వంలో ఏకత్వం, విడివిడిగా ఉన్న భారతదేశంలో ఏకతాటిపై నడిపించిన గొప్ప మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆయన కొనియాడారు. భారతీయులమంతా స్వదేశీ వస్తువులనే ఉపయోగించాలని, పటేల్ అనుసరించిన దృఢ సంకల్పాన్ని నేటి యువతరం వారి అడుగుజాడల్లో నడవాలని, చెడు వ్యసనాలు మరియు డ్రగ్స్ మహమ్మారికి దూరంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశంలో స్వేచ్ఛ కోసం తపించేవారని, ఎన్ని భాషలు మాట్లాడిన ఎన్ని ప్రాంతాలు ఉన్న మనమందరం ఒకటేనని చాటి చెప్పేవారని వివరించారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా సంస్థానాలుగా విడివిడిగా ఉన్న దేశాన్ని ఒక్కటి చేయడంలో సర్దార్ పటేల్ కృషి చేశారన్నారు. భారత దేశ ప్రజల్ని చైతన్యపరిచి ఏకతాటిపై నడిపించిన మహనీయుడని కొనియాడారు. ప్రజలు ఆయన ఆశయ సాధన కోసం పని చేయాలన్నారు. అలాగే ఆత్మ నిర్భర్భారత్ ప్రతిజ్ఞ చేయించారు, అనంతరం మొక్క నాటి నీరు పోసి, జెండా ఊపి పాద యాత్రను ప్రారంభించారు,

ఈ కార్యక్రమంలో మేరా యువభారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సూపరిండెంట్ బానోతు దేవిలాల్, డివైఎస్ఓ, ఓలేటి జ్యోతి డి ఐ ఈ ఓ మదార్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, ఎమ్మార్వో రాజేశ్వరరావు, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, ప్రభుత్వంచే నామినేట్ చేయబడ్డ మెంబర్స్ సింగారపు సతీష్ , తాడపూర్ణ చందర్, ప్రేమ్ రాయుడు మై భారత్ వాలంటీర్లు, బానోతు వీరన్న నాయక్, బాదావత్ సురేష్ నాయక్, వెల్దండ సురేష్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ విజయ, మహిళా సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సుమారు 1500 మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండు గంజాయిని పట్టుకున్న మధిర రూరల్ ఎస్సై బి. లక్ష్మి భార్గవి..

**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి// గద్దల కళ్యాణ్..**

క్రైమ్ నెంబర్: 170/2025 యు/ ఎస్8 ( సి) ఆర్/ డబల్యు20 ( బి )(ii)( బి), ఆర్/ డబ్ల్యు 27( బి) ఎన్ డి పి ఎస్ చట్టం. 1985 మధిర రూరల్ పోలీసులు.

నేరం తేదీ: ఆన్. 21.11.2025 16.30 గంటలకు.

నివేదిక తేదీ: న. ఆన్. 21.11.2025 20.15 గంటలకు.

ఫిర్యాదులుపేరు: బి. లక్ష్మీ భార్గవి, ఎస్ఐ ఆఫ్ పోలీస్, మధిర రూరల్ పిఎస్

నేరస్తుల పేర్లు: ఏ-1. యంగల కార్తీక్ స/ఓ కుటుంబరావు, వయస్సు: 22 సంవత్సరాలు, కులం: ఎస్సీ మాదిగ,

వృత్తి: కూలీ, కలకోట గ్రామము, బోనకల్లు మండలం, ఖమ్మం జిల్లా,

ఏ -2. తోటపల్లి రాహుల్, తండ్రి పేరు: బాబు, వయస్సు: 19 సంవత్సరాలు, కులం: ఎస్సీ మాదిగ, వృత్తి: ప్రైవేట్ జాబ్, కలకోట గ్రామము, బోనకల్ మండలం, ఖమ్మం జిల్లా,

ఏ-3. తోటపల్లి చరణ్ శేఖర్ ఠాగూర్ తండ్రి పేరు.ఏచలపతిరావు, 24 సంవత్సరాలు, ఎస్సీ - మాదిగ,

కూలీ. కలకోట గ్రామం, బోనకల్లు మండలం, ఖమ్మం జిల్లా.

దర్యాప్తు అధికారి: - శ్రీ. డి.మధు, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, మధిర రూరల్ సర్కిల్.

## నేరస్తుల వద్ద నుండి స్వాధీన పర్చుకున్న వస్తువులు:

1. ఎండు గంజాయి: 1.085 కేజీలు
2. యాక్టివా స్కూటీ బేరింగ్ నెం. టీఎస్ 07 హెచ్0914
3. సెల్ ఫోన్ - 01




కేసుయొక్కసారాంశం:

తేదీ 21.11.2025 న సాయంత్రం మధిర రూరల్ ఎస్సై భార్గవి. మరియు వారి సిబ్బంది కలిసి, మల్లారం క్రాస్ రోడ్డు, సిరిపురం గ్రామము, మధిర మండలం వద్ద, వచ్చి పోయే వాహనదారులను తనిఖీ చేయగా, సాయంత్రం సుమారు 4.30 గంటల సమయంలో, పై. ముగ్గురు ముద్దాయిలు టీఎస్ 07 హెచ్0914 నెంబర్ గల స్కూటీ పై కలకోట వైపు నుండి సిరిపురం వైపు వెళుతుండగా, వారిని ఆపి తనిఖీ చేయగా, వారి స్కూటీ డిక్కి నందు తెలంగాణ ప్రభుత్వం చే నిషేధించబడిన ఎండు గంజాయిని అక్రమంగా రవాణా చేయుచుండగా, అట్టి ముగ్గురు ముద్దాయిలను అదుపులోకి తీసుకొని, పంచుల సమక్షంలో విచారించగా, ముద్దాయిలకు గత కొన్ని సంవత్సరాల నుండి గంజాయి తాగే అలవాటు ఉందని, అట్టి గంజాయిని చింతూరుకు చెందిన ఒక వ్యక్తి వద్ద కొనుగోలు చేశారు. వచ్చి, కలకోట లోని నిర్మానుష్య ప్రాంతమైన రాళ్లవాగు దగ్గరికి వెళ్లి గంజాయి తాగుతూ ఉండేవారని, అదే వారు ఒడిస్సా కి చెందిన ఒక వ్యక్తి వద్ద కేజీ రూ.3,000/- చొప్పున కొనుక్కుని అట్టి గంజాయిని తీసుకొని తమ మిగిలిన మొత్తాన్ని కలిసి త్రాగి, మిగిలిన గంజాయిని అమ్మగా వచ్చిన డబ్బులను మందు త్రాగడానికి వాడుకుందామనీ, తమ స్కూటీపై కలకోట నుండి సిరిపురం వెళు తున్నామని తెలిపారు. అట్టి ముగ్గురు ముద్దాయిల వద్ద నుండి స్వాధీన పరుచుకున్న గంజాయి మొత్తం 1.085 కేజీలు కలదు. వారి వద్ద నుండి ఎండు గంజాయి, ఒక సెల్ ఫోన్ మరియు ఒక స్కూటీ ని స్వాధీనపరుచుకున్నది. ఇట్టి కేసు కేసులో మిగిలిన ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు.

## ప్రాపర్టీ రికవరీలో పాల్గొనేవారి వివరాలు:

1. డి. మధు, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, మధిర రూరల్ సర్కిల్
2. బి. లక్ష్మీ భార్గవి, ఎస్సై ఆఫ్ పోలీస్, మధిర రూరల్ పోలీసులు.
3. ఇ.తిరుపతిరావు, మధిర రూరల్ పీఎస్ పీసీ 05
4. ఎస్.కె రవి, మధిర రూరల్ పోలీసులు యొక్క హెూమ్ గార్డ్ 49
5. శాంత కుమార్, పీసీ.., సర్కిల్ ఆఫీస్, మధిర రూరల్
6. జి. గోపాల్ రావు, మధిర రూరల్ పీఎస్ పీసీ 2955
7. పి.నాగరాజు, మధిర రూరల్ పీఎస్ పీసీ 67

# లేబర్ కోడ్స్ నోటిఫికేషన్ ఏకపక్ష నిర్ణయం తగదు. వెంటనే రద్దు చేయాలి

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 22**






కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక, యాజమాన్య అనుకూల కార్మిక కోడులను గుడ్డిగా ఏకపక్షంగా అమలు చేయడాన్ని భారత కార్మిక సంఘాలు దీన్ని మోసపూరిత చర్యగా అభివర్ణించింది.

సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పొనకల్ గ్రామపంచాయతీ ఆవరణలో నిరసన తెలియజేస్తూ, కామ్రేడ్ అంబటి లక్ష్మణ్ సిఐటియు మండల కార్యదర్శి మాట్లాడినారు. కార్మికులు పోరాడి సాధించుకున్న,కార్మిక చట్టాలను కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి, బడా సంపన్నులకు, దొరబాబులకు పెట్టుబడిదారులకు అనుకూలంగా వారి ఆస్తులు పెంచుట కొరకు, కార్మికులను కట్టు బానిసలుగా చేయుటకు నాలుగు లేబర్ కోడ్ లను,నిన్నటి నుండి అమలుకు నోటిఫికేషన్ జారీ చేయడం అత్యంత దుర్మార్గమని తెలిపారు.

కార్మికుల మెడలకు ఉరితాల్లుగా ఈ లేబర్ కోడ్స్ ఉన్నాయి.

పని గంటలు పెంచుతూ,ఉద్యోగ భద్రత,సామాజిక భద్రత, చట్టబద్ధత సౌకర్యాలు మార్పులు చేసిందని, అలాగే కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ పద్ధతిన కార్మికులను శ్రమ దోపిడీ చేయడానికి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తుందని అగ్రహం వ్యక్తపరిచారు.

కార్మిక లోకం పై జరిగిన ఈ దాడిని సంఘటితంగా ఎదుర్కోవాలి. కార్మికుల ప్రాణాలతో,వారి జీవితాలతో చలగాటం ఆడటాన్ని ముక్తకంఠంతో అందరం నిరసిస్తాం. కార్మిక కోడ్లను అమలు చేసిన పక్షంలో రాబోయే తరాల ఆశలు,నమ్మకాలు, ఆకాంక్షలు పూర్తిగా ఆవిరైపోతాయి అని ఈ కార్మిక కోడ్లను రద్దు చేసేంతవరకు పోరాటాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం నాయకులు రవి హమాలీ సంఘం నాయకులు కోడిపల్లి రవి ఇతర కార్మికులు పాల్గొన్నారు.

# కాఫీ, జ్యూస్ పాయింట్ ను ప్రారంభించిన మాజీ కౌన్సిలర్ కోన ధని కుమార్



**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..**

ఈరోజు మధిర పట్టణంలో నందిగామ రోడ్ నందు నూతనంగా ఏర్పాటు చేసినటువంటి సాయి బాలాజీ ఫిల్టర్ కాఫీ, జ్యూస్ పాయింటును మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ కోన ధని కుమార్ ప్రారంభించడం జరిగింది....

# కాలనీలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్న కార్పొరేటర్ ప్రేమ్ కుమార్..

**మేడ్చల్ మల్కాజిగిరి
22 నవంబర్, జనసముద్రం న్యూస్**



మల్కాజిగిరి నియోజకవర్గం , ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బ్యాంకు కాలనీలో శనివారం కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు రోడ్డు, డ్రైనేజీ, కావాలని కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడంతో, సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాబు, సోమయ్య, నాగేశ్వరరావు, శ్రీనివాస్, హనుమంతరావు, జై పాల్,సుకుమార్, రవి ప్రకాష్, సుధాకర్, సుబ్బారావు, తేజా, రామా రావు, వికాస్,ప్రసాద్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జూలకంటి ఆదేశాల మేరకు 9వ వార్డు లో కరెంట్ పోల్స్ పరిశీలన





**జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 22**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 9వ వార్డ్ లో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు కరెంట్ పోల్స్ ను పరిశీలించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంఘ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, యూనిట్ ఇంఛార్జ్ శివ శంకర్ నాయక్, మూఢావత్ రెడ్య నాయక్, చిన్న దాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్, మార్కెట్ యార్డు దగ్గర లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలని కార్మిక సంఘాల, రైతు సంఘాల ఆధ్వర్యంలో ప్రతులును దగ్ధం చేసిన నాయకులు






**జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, నవంబర్ 22:**

పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని బస్టాండ్ దగ్గర కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలని రైతు సంఘాలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన తెలియజేయడం జరిగింది. వివిధ కార్మిక సంఘాల నేతలు మరియు రైతు సంఘాల నేతలు పాల్గొనడం జరిగింది.
అదేవిధంగా నవంబర్ 26వ తేదీన జరిగే దేశవ్యాప్త నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## బైక్ ర్యాలీ లో పాల్గొన్న బాలకృష్ణ , తండా మస్తాన్ జానీ





**జనసముద్రంన్యూస్, కారంపూడి, నవంబర్ 22**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి లో జరుగుతున్న పల్నాటి వీరుల తిరునాళ్ళ మహోత్సవం సందర్భంగా 4వ రోజైన కోడిపోరు ఘట్టం సందర్భంగా పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ , టీడీపీ నాయకులు తండా మస్తాన్ జానీ పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో 37వరోజు అన్నదాన కార్యక్రమంలో భాగంగా మల్లిడి చెల్లారెడ్డి శ్రీమతి మాణిక్యం దంపతులు చేతులు మీదగా స్వాములుకి అన్నదానం





**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,కర్రి దుర్గారెడ్డి,నవంబర్:22**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం లో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములుకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీవారు ఏర్పాటు చేశారు.37వరోజు అన్నదాన కార్యక్రమంలో భాగంగా మల్లిడి చెల్లారెడ్డి శ్రీమతి మాణిక్యం దంపతులు వారి కుమారుడు శ్రీనివాసరెడ్డి(యం.ఎస్.ఆర్) శ్రీమతి రామాలక్ష్మి దంపతులు వారి మనవడు 1. చెల్లారెడ్డి(నాని)శ్రీమతి లావణ్య దంపతులు వారి ముని మనవరాలు రాధ్య నిహిరా రెడ్డి వారి మనవడు 2.సతీష్ రెడ్డి మరియు వారి కుటుంబసభ్యులుతో స్వాములు కి అన్నదానం జరిపించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి(గురుస్వామి)మాట్లాడుతూ ఈ రోజు అన్నదానంలో సుమారుగా 130 మంది స్వాములు పాల్గొన్నారు అని ఈ సందర్భంగా అన్నదాతలుకి ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే ఆలయం పునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలి అని ఆయన కోరారు....

## నాగదేవత అయ్యప్ప స్వామి ఆలయం నందు ఆయుష్ వైద్య శిబిరం



**(జన సముద్రం)(రాజుపాలెం )**

మండలం కొండమోడు గ్రామంలో నాగదేవత అయ్యప్ప స్వామి పడిపూజ సందర్భంగా ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆరోగ్యం పైన అవగాహన సదస్సు మరియు వైద్య శిబిరం నిర్వహించి వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యత తెలియపరచి అక్కడికి వచ్చిన భక్తులకు శీతాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియపరిచి శబరి నందు నీటిలో మునిగినప్పుడు జాగ్రత్తలు పాటించాలని వేడి ఆహారాన్ని తీసుకోవాలని చేతులు శుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత వాటి ప్రాముఖ్యత గురించి తెలియపరచి అక్కడికి వచ్చిన భక్తులకు వైద్య పరీక్ష నిర్వహించి దీర్ఘకాలిక వ్యాధులకు తరుణ వ్యాధులకు వ్యాధి నిరోధక శక్తి పెంచుకోవడానికి ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఎలమంద రెడ్డి సుదర్శన్ రెడ్డి బుర్రి రాంబాబు వెంకటేశ్వర్ రెడ్డి కృష్ణారెడ్డి ధర్మారెడ్డి కాశి నరసింహ ఆధ్వర్యంలో ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది

## చిరుమామిళ్ళ మధుబాబు కి హార్దిక శుభాకాంక్షలు తెలిపిన చెన్నకేశవులు



**జనసముద్రంన్యూస్,, మాచర్ల, నవంబర్ 22**

పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా ఎన్నికైనందుకు చిరుమామిళ్ళ మధుబాబు కి పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని పదో వార్డు 95వ బూత్ ఇన్చార్జ్ ఉప్పుతోళ్ళ చెన్నకేశవులు తన హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## వీరమరణం పొందిన హిడ్మా హీరో:భారత్ ఆదివాసీపార్టీ

**కొయ్యూరుఎజనసముద్రం న్యూస్.నవంబర్ తేది 22**

వీరమరణం పొంది హిడ్మా హీరో అయ్యాడని ఆదివాసీ అయినా మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మడావి హిడ్మాని ఉద్దేశించి భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు అభిప్రాయం వ్యక్తం
చేసారు.మధ్యభారతంలో జరుగుతున్న వీరోచిత పోరాటంలో భాగంగా మారేడుమిల్లిలో హిడ్మా మరణం గురించి ఎదురు కాల్పుల్లో చనిపోయాడని రాజ్యాంప్రకటించగా,పట్టుకునిచంపారనిమావోయిస్టు సానుభూతి పరులు,ప్రజాసంఘాలు,
రాజకీయపార్టీలు అంటున్న సమయంలో రాజబాబు మాట్లాడుతూ చంపినా లేదా చంపబడ్డా హిడ్మా హీరో అయ్యాడని,ఇప్పుడు కాకపోతే తర్వాత అయినా చంపబడతాడని అయితే లొంగిపోవడానికి వస్తే
చంపేసారని ఒక వాదన వినిపిస్తుందని
లొంగపోవడానికి వచ్చే అగ్రవర్ణాల మల్లోజుల వేణుగోపాల్ ని, తక్కినపల్లి వాసుదేవరావులను రాజ్యం ఒకలాగా ట్రీట్ చేసిందని,అదే ఆదివాసీ గోండ్ అయినా హిడ్మా ని మరోరకంగా ట్రీట్ చేసిందని,హిడ్మాలొంగిపోయిబ్రతుకుంటేదండకారణ్యంలో భవిష్యత్ లో జరిగే మైనింగ్ తవ్వకాలకు ఎదురు తిరుగుతాడని కూడా రాజ్యం ఆలోచించిదని, అందుకే చంపబడ్డాడని,దేశంలో మొట్టమొదటి మావోయిస్టు ఎన్ కౌంటర్ దారగెడ్డలో అయ్యిందని, దేశంలో మావోయిస్టుల చేత ఐఏఎస్ అధికారుల కిడ్నాప్ గుర్తేడులో అయ్యిందని,హిడ్మా చంపబడ్డా ప్రదేశం కూడా అదే ప్రాంతం కావడం విశేషం.ఇదంతా రాజ్యాం కావాలని చేసిందని,
ఈ దేశానికి మూలవాసులైనా ఆదివాసీలపై
జరుగుతున్న మారణకాండ కొత్త కాదని,రాజుల



కాలంలో రాజులతో ఆదివాసీల పోరాటం, స్వతంత్రం కోసం బ్రిటీష్ వారితో పోరాడి మొట్టమొదటి వీరమణం పొందిన బాబా తిల్కా మాంఝీ,బిర్సాముండాలతో పాటు నిజాంకు వ్యతిరేకంగా కొమరం భీం పోరాడి వీరమణం పొందారు.ఆ కోవకు చెందినట్లే గోండ్ వీరుడు హిడ్మా అని దేశం అనుకొంటుదని,
ఆదివాసీలను చంపడం కాదు ఆదివాసీల
సమస్యలను చంపితే ఈ దేశం అభివృద్ధి
చెందుతుంది కానీ సమస్యలు లేవనెత్తిన వాడిని చంపితే సమస్య ఝటిలమౌతుందని,
దళితుడైనా తిప్పిరి తిరుపతి (దేవ్ జీ)ని మావోయిస్టు చీఫ్ చెయ్యడంతో బయటకు వచ్చిన అగ్రవర్ణాల మల్లోజులవేణుగోపాల్,తక్కినపల్లి వాసుదేవరావులకు రాజ్యం ఇచ్చిన ట్రీట్ మెంట్ ,గోండ్ ఆదివాసీ అయినా హిడ్మాకు ఇచ్చిన ట్రీట్ మెంట్ చూస్తే అంబేద్కర్ అన్నట్లు ఈ దేశంలో కులం నిచ్చెన మెట్లులాగాఉందని,రాజ్యాంగంకుబదులుగా.మనుధర్మ శాస్త్రం నడుస్తుందని,మాజీ ఐపిఎస్ జెడీ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ తన సహచరులను చంపిన హిడ్మా ఎన్ కౌంటర్ కావడాన్ని సంతోషం వ్యక్తం చేస్తున్నారని,అదే మావోయిస్టు తక్కినపల్లి వాసుదేవరావు ఆలియాస్ ఆశన్న ఐపిఎస్ అధికారి ఉమేష్ చంద్రను చంపాడు కదా,చంపిన ఆశన్నను ఆనందంగా ఆహ్వానించారు,మధ్యభారతంలో ఆరు నెలలఆదివాసీపసిపాపమంగ్లీకూడామావోయిస్టులాగా రాజ్యం చూపడం దురదృష్టకరమని,దేశంలో రక్షణ కరువైందనిఆవేదన వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజవర్గం ఇన్చార్జి మద్దేటి అంజిరెడ్డి, రంపచోడవరం మండల అధ్యక్షులు పండా కృష్ణమూర్తి, వై రామవరం మండల అధ్యక్షులు కురసం సత్యనారాయణ దొర, మారేడుమిల్లి మండల అధ్యక్షులు బలిజే చిన్నారెడ్డి, గంగవరం మండల అధ్యక్షులు కుంజం తమ్మన్న దొర, రంపచోడవరం నియోజవర్గం యూత్ లీడర్ నక్కెల శ్రీనివాస్ రావు, ఆదివాసి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు కత్రం రామదాసు దొర, మడకం వెంకన్న దొర తదితరులు పాల్గొన్నారు.

## వార్డెన్ లను సస్పెండ్ చేస్తే సమస్య పరిష్కారం కాదు:ఆదివాసీపార్టీ

**జనసముద్రం న్యూస్,నవంబర్, తేది 22:**

అల్లూరి జిల్లా కొయ్యూరు వార్డెన్ లను సస్పెండ్ చేస్తే సమస్య పరిష్కారం కాదని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు అన్నారు.
కొయ్యూరు ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల(బాలికలు)ను సందర్శించి,పిల్లల్ని ఆరోగ్యం గురించి వివరాలు అడిగి తెలుసుకొని,జాగ్రత్తగా ఉండాలని,మంచి నీళు బాగాతాగాలని,ఆరోగ్యంబా గుండేటట్లుచూసుకోవాలని,బాగా చదువుకోవాలని, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరారు.
అనంతరం కిచెన్ పరిసరాలు పరిశీలించి,కిచెన్ నుండి వచ్చే మురికి నీరు బయటకు వెళ్ళడానికి అవకాశం లేదని గమనించారు.ఆ మురికి నీరు పోవాలంటే రైతుల పట్టా స్థలం అడ్డంగా ఉందని ప్రధానఉపాధ్యాయుడు గోపాలం చెప్పారు.



ఆ రైతులతో మాట్లాడి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాటు చేస్తే గానీ ఆ సమస్య పరిష్కారం కాదని, ఈ ఆశ్రమ పాఠశాల లోనే కాదు చాలా ఆశ్రమ పాఠశాలలో ఇలాంటి సమస్యలు చాలా ఉన్నాయని, ప్రభుత్వం పట్టించుకోకుండా ఉన్నతాధికారులు సంబందిత వార్డెన్ లను ఉపాధ్యాయులను సస్పెండ్ సరికాదని,
దాంతో సమస్యలు పరిష్కారం కావని,ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలలో ఉపాధ్యాయులు అత్యధికంగా విధులు నిర్వహిస్తున్నారని,ఏమైనా సంఘటనలు జరిగితే వేటు వీరి పైనే పడుతుందని,పాఠశాలలలో వీరికి కనీ సౌకర్యాలు కల్పించడం లేదని,హస్టల్లో పిల్లలకుఏమైనాజరిగితేవార్డెన్‌లను,ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను సస్పెండ్ చేసి కంటి తుడుపు చర్యలు చేపట్టడం వల్ల ఉపయోగం లేదని ప్రతి ఆశ్రమ పాఠశాలలో సమస్యలు ఉన్నాయని,వాటి పరిష్కారంకోసంఅధికారులు,పాలకులుఆలోచించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పాపారావు మాష్టారు,సూరిబాబు పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యములో ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరం



**జనసముద్రం న్యూస్, నవంబర్23, జ్ఞానపురం, విశాఖపట్నం,**

ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిర కార్యక్రమం భాగంగా సెయింట్ జోసెఫ్ కళాశాల (ఆటోనమస్), విశాఖపట్నం ఆధ్వర్యంలో 22-11-2025న ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరం నిర్వహించబడింది.
ఈ శిబిరం మెడికోవర్ క్యాన్సర్ హాస్పిటల్ సహకారంతో ప్రజలలో క్యాన్సర్ గురించి అవగాహన కల్పించడం, ముందస్తు గుర్తింపును ప్రోత్సహించడం లక్ష్యంగా ఏర్పాటుచేశారు. ఈ శిబిరం కార్పొరేటర్ శ్రీమతి కొడిగుడ్ల పూర్ణిమ & శ్రీధర్ గారి కార్యాలయం సహాయంతో జోన్ - 5లోని జీవీఎంసీ జోనల్ కార్యాలయం సమీపంలోని 41 వార్డులో ఈ ప్రత్యేక శిబిర కార్యక్రమాన్ని నిర్వహించబడింది. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను పొందారు. మెడికోవర్ ఆసుపత్రి నిపుణులు, వైద్య సిబ్బంది పర్యవేక్షణలో వివిధ రకాల క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె. మాణిక్య కుమారి నాయకత్వంలో ఎన్ఎస్ఎస్వాలంటీర్లువిజయవంతంగానిర్వహించారు. వాలంటీర్లు ప్రజలను చైతన్యపరచడం, వైద్య బృందానికి సహకరించడం వంటి పనులు చేశారు. డాక్టర్ ఆర్. లావణ్య అసిస్టెంట్ ఆంకాలజిస్ట్ శిబిరానికి హాజరై గర్భాశయ క్యాన్సర్‌తో బాధపడుతున్న రోగులకు సిపిఎపి-స్మియర్ పరీక్ష నిర్వహించారు.
బ్రెస్ట్ క్యాన్సర్ రోగులను మామోగ్రఫీ ద్వారా కూడా పరీక్షించి అవసరమైన కౌన్సెలింగ్ మరియు తదుపరి మందులను అందిస్తారు. ఇతర వ్యాధులతో బాధపడుతున్న కొంతమంది పురుషులతో సహా దాదాపు 80 మందిని పరీక్షించారు. మెడికోవర్ ఆసుపత్రి ఈ శిబిరం ద్వారా రోగులకు 50% తగ్గింపు మరియు కొంతమంది పేద రోగులకు ఉచిత చికిత్సను అందిస్తోంది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ షైజి మరియు కళాశాల యాజమాన్యం ఎన్ఎస్ఎస్ యూనిట్‌ను అభినందిస్తూ ఇటువంటి ఆరోగ్య కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని,ముందస్తుగుర్తింపుప్రాణాలను రక్షిస్తుందని తెలిపారు.
సమాజ సేవలో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం ద్వారా అనేక మంది ప్రజలు సమయానుసారంగా వైద్య సలహాలు, అవగాహనమరియుతదుపరి చికిత్సకు మార్గదర్శకత పొందారు.

## రాష్ట్ర గిరిజన సంఘం విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయండి..

### టిఆర్ జిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవి నాయక్.

**దామరచర్ల మండలం.**
**నవంబర్ 22.(జనసముద్రం న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలు ఈనెల 29వ తారీకు నాడు నల్లగొండ పట్టణ కేంద్రంలోని లెక్చరర్స్ భవన్ లో
నిర్వహించుచున్నామని సంఘం వ్యవస్థాపక
అధ్యక్షులు ధీరావత్ రవి నాయక్ తెలిపారు,
ఇట్టివిషయమైసమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా టిఆర్ జిఎస్ ముఖ్య కార్యకర్తలు పాల్గొంటున్నారని తెలంగాణ రాష్ట్రంలో గిరిజన తెగల మధ్య వైశ్యామ్యాలు రెచ్చగొట్టి రాజకీయంగా నిలదుక్కుకోవాలని కొంతమంది నాయకులు చూస్తున్నారని వారి కుహన రాజకీయాల వెనకాల ప్రస్తుత ప్రభుత్వంలోని పెద్దలు కూడా ఉన్నారని వారి బండారం బయటపెట్టేందుకు తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం గిరిజన చైతన్య యాత్రలను
నిర్వహించి గిరిజన తెగల మధ్య వచ్చినటువంటి



అశాస్త్రీయ వైరుధ్యాలను తొలగించి రాష్ట్రంలోని గిరిజన తెగల మధ్య ఐక్యత సాధించడం కోసం కృషి చేస్తుందని ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని అసస్త్రీయ డిమాండ్ ను ఖండిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేశారు,
నల్లగొండ జిల్లా కేంద్రంలో టిఆర్ జిఎస్ రాష్ట్ర విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో గిరిజన సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శ్రీను నాయక్,గిరిజన నాయకులు రమేష్ నాయక్,అశోక్ నాయక్,శీనునాయక్,సైదానాయక్,నాగనాయక్, వస్రం నాయక్,అఖిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చిరుమామిళ్ళ మధుబాబు కి హార్దిక శుభాకాంక్షలు తెలిపిన వేముల మంగమ్మ



**జనసముద్రంన్యూస్,, మాచర్ల, నవంబర్ 22:**

పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా ఎన్నికైనందుకు చిరుమామిళ్ళ మధుబాబు కి పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని పదో వార్డు టీడీపీ మహిళా నాయకురాలు వేముల మంగమ్మ తన హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.

## చింతలపూడి మండల తెలుగుదేశం అధ్యక్షులుగా నూతనంగా ఎన్నిక చింతం విష్ణుమూర్తి,



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి నవంబర్22**

చింతలపూడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నిక కాబడ్డ చింతం విష్ణుమూర్తి,చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది, శాసన సభ్యులు చింతలపూడి మండల పార్టీ అధ్యక్షులు చింతం విష్ణు మూర్తి శుభాకాంక్షలు తెలియజేసారు,

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లును పర్యవేక్షిస్తున్నా ఎమ్మెల్యే మద్దిపాటి.

**జనసముద్రం న్యూస్ నవంబర్ 22**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల.**

ద్వారక తిరుమల మండలం ఐఎస్ జగన్నాధపురం లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయం వద్ద సోమవారం జరగబోయే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యటన ఏర్పాట్లను, హెలిప్యాడ్ నిర్మాణాన్ని , భద్రత చర్యలను స్వయంగా శనివారం పర్యవేక్షించిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు .

ఈ కార్యక్రమంలో గోపాలపురం ఏఎంసి వైస్ చైర్మన్ పోతన ధర్మరాజు ,నియోజకవర్గ జనసేన ఇంచార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు,మండల జనసేన పార్టీ అధ్యక్షులు దాకారపు నరసింహమూర్తి , మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ ,గ్రామ పార్టీ అధ్యక్షుడు ముత్తింటి సత్యనారాయణ, సొసైటీ చైర్మన్లు అద్దంకి రామచంద్రశేఖర్ , అక్కిశెట్టి సుధాకర్ , గోపాలపురంనియోజకవర్గంవాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ , గువ్వల మావుళ్ళ రావు ,రేగంటి వెంకటేశ్వర రావు ,గ్రామపార్టీ అధ్యక్షులు జిలుగుల సిద్ధారావు , పల్లి రాంబాబు మండల ఐ టి డి పి అధ్యక్షులు ఏపూరికిషోర్ , బోట్ల సాయి ,దేవస్థానం సిబ్బంది,పోలీస్‌సిబ్బంది,మండలపరిషత్‌అధికారులు, మండల కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.

## శ్రీ అయ్యప్ప స్వామి 18 వ మహా పడిపూజలో పాల్గొన్న మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.22),జనసముద్రం న్యూస్**

పోచారం మున్సిపాలిటీ చౌదరిగూడ గ్రామంలో కురుపాల విజయ్ ముదిరాజ్ ధనుష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి 18 మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించిన పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్ రెడ్డి.ఈ పూజా కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమేష్,ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి,నాయకులు బైరి రాములు గౌడ్,సామల భాస్కర్ రెడ్డి,మెట్టు తిరుమల్ రెడ్డి,అయ్యప్ప స్వామి మాల ధరించిన స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కురుపాల విజయ్ గురుస్వామి మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవానికి విచ్చేసిన అయ్యప్ప భక్తులకు సివిల్ భక్తులకు మరియు కాలనీ ప్రజలకు ధన్యవాదములు అయ్యప్ప స్వామి ఆశీస్సులు గ్రామ ప్రజల అందరి పై ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

## సిఐటియు మున్సిపాలిటీజిల్లా అధ్యక్షుడు మెరుగ దుర్గారావు ఆధ్వర్యంలో గోవిందమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం

**జనసముద్రం న్యూస్,నవంబర్.22**

హుజూర్నగర్ మున్సిపల్ కార్మికురాలు కస్తాల గోవిందమ్మ అకాల మరణం చెందడం జరిగింది ఆ కుటుంబానికి పారిశుద్ధ కార్మికులు ఆర్థిక సహాయం చేయడం జరిగింది 13000 రూపాయలు బియ్యం వారి కుటుంబానికి అందడం అందజేయడం జరిగింది citu జిల్లా అధ్యక్షులు మేరుగ దుర్గారావు గారు కస్తాల సైదులు దేవకరణ కస్తాల దిల్ వెంకటరమణ వీరయ్య సైదులు వీరబాబు సంతోషమ్మ కుమారి రాంబాయి యశోద తదిపార్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు



**కరీంనగర్(జనసముద్రం న్యూస్):**

సిఓఇ అలుగునూర్ గురుకుల ప్రతిభ కేంద్రంలో తేదీ:14.11.2025 నాడు ప్రారంభోత్సవమైనటువంటి గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మొదటిరోజు వైస్ ప్రిన్సిపల్ సిఎచ్.మాధవి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి, లైబ్రేరియన్ సుస్మిత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేసినారు. ఈ వారోత్సవ వేడుకలలో భాగంగా విద్యార్థినిలకు వ్యాసరచన ఉపన్యాస క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. చివరి రోజున పోటీలలో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇంచార్జి ప్రిన్సిపాల్ జోనల్ అధికారి ప్రత్యూష గారు విద్యార్థినులను అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ మాధవి గారు మాట్లాడుతూ.. గ్రంథాలయాలు తల్లి వలే లాలిస్తాయని తండ్రి వలె ఆదేశిస్తాయని మిత్రుడు వలె ఆదుకుంటాయని అన్నారు. జూనియర్ వైస్ ప్రిన్సిపల్ వెంకట్ లక్ష్మి మాట్లాడుతూ.. చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ మంచి పుస్తకం కొనుక్కోవాలని చెప్పారు. గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు వేడుకలలో లైబ్రేరియన్ సుస్మిత తో పాటు, వైస్ ప్రిన్సిపాల్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు పాల్గొని ఈ కార్యక్రమంను విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా లైబ్రేరియన్ సుస్మిత అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ, భీమారంలో మహిళలకు అందజేసిన అధికారులు,

**జనసముద్రం న్యూస్ నవంబర్ 22**
**మంచిర్యాల జిల్లా ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోటిమంది మహిళలకు కోటి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం రోజున భీమారం మండల కేంద్రంలోనిఎంపీడీవోకార్యాలయంవద్దనిర్వహించారు , మంచిర్యాల జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని, దానిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మహిళ స్వయం సహాయక బృందాలలో ఉన్న మహిళలకు ఇందిరా మహిళా శక్తి పేరిట చీరలను పంపిణీ చేస్తున్నట్టు భీమారం మండలానికి 6.30 మీటర్ల చీరలు 3 457, 9 మీటర్ల చీరలు 699 వచ్చినట్టు గ్రామాల వారిగా వాటినిమహిళాసంఘాలసభ్యులకుఅందజేయనున్నట్టు , ఎక్కడైనా డ్యామేజీ అయిన చీరలు వస్తే వాటిని సీసీల దృష్టికి తీసుకురావాలని అన్నారు,



ఈ కార్యక్రమంలో భీమారం మండల ప్రత్యేక అధికారి సురేఖ, ఎంపీడీవో మధుసూదన్, డిప్యూటీ తహసీల్దార్ అంజమ్మ, ఐకెపి ఎపిఎం గడ్డం శ్రీనివాస్ గౌడ్, సీసీలు ధర్మయ్య, ఆవిడపు రాజ్యలక్ష్మి, భీమారం మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు సుజాత, కార్యదర్శి సరిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొడేటి



రవి, ఉష్క మల్ల పున్నం చంద్, మాజీ జెడ్పిటిసి జరుపుల రాజ్ కుమార్ నాయక్, మాజీ సర్పంచ్ గద్దె రాంరెడ్డి, అలకాటి తిరుపతి, భూక్య భూక్యా లక్ష్మణ్, మోహన్ రెడ్డి, కొక్కుల నరేష్, యూత్ కాంగ్రెస్ రాజ్ కుమార్, సుధాకర్, అనపర్తి రమేష్, ఎండి ఫక్రుద్దీన్, పాల్గొన్నారు

## ఫలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషి

**- గంగాధరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణం కోసం 5కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం**
**- మాటలు చెప్పడం కాదు చేతల్లో చూపిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**
**- హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు**

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

విద్యతోనే అభివృద్ధి సాధ్యం, ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగడానికి అవకాశం లభిస్తుంది. విద్యార్థులు తాము కన్న కలలను సాకారం చేసుకోవడానికి విద్య ఒక ఆయుధంగా ఉపయోగపడుతుంది.

ఉన్నత విద్యావంతుడైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈ విషయాన్ని చక్కగా గుర్తించారు. గంగాధర మండలం తో పాట చుట్టు ప్రక్కల మండలాలకు చెందిన పేద మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత అందుబాటులోకి తీసుకురావాలన్న ఆలోచన చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు ఆవశ్యకతను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిచొప్పదండినియోజకవర్గం డిగ్రీకళాశాలను మంజూరు చేయించారు. దీంతో ఇక్కడి విద్యార్థుల 20ఏళ్ల నిరీక్షణకు తెరపడింది. డిగ్రీ కళాశాల మంజూరు చేయించితే సరిపోలేదని, కళాశాలకు సొంత భవనం ఉండాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిర్ణయానికి వచ్చారు. మళ్లీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి గంగాధరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సొంత భవన నిర్మాణానికి రూ.5కోట్లు మంజూరు చేయించారు.

గతంలో ఎందరో ఎమ్మెల్యేలు వచ్చారు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయిస్తామని హామీలు ఇచ్చారు. వారి హామీలు హామీలుగానే మిగిలిపోయాయి. కానీ తాను ఇచ్చిన హామీని మరచిపోకుండా గంగాధరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయించారు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. గంగాధరలో ప్రభుత్వ డిగ్రీ



కళాశాల ఏర్పాటుతోపాటు, అంత భవన నిర్మాణానికి రూ.5కోట్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు చొప్పదండి నియోజకవర్గ ప్రజల నుండి అభినందనలు వెల్లువెత్తాయి.

## జాతీయ టైక్వాండో క్రీడల్లో బంగారు పతకం అందుకున్న గుగులోతు ప్రియా. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న గుగులోతు ప్రియా.

**మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి**
**జన సముద్రం న్యూస్ నవంబర్ 22**

మహబూబాబాద్ జిల్లా కొరవి మండలం సుదనపల్లి జాతీయ టైక్వాండోలో బంగారు పతకం జిల్లాకు గర్వకారణమైన గుగులోతు ప్రియా.

నిరుపేద కుటుంబం నుంచి జాతీయ వేదిక వరకు గుగులోతు ప్రియా.

ఏకలవ్య గురుకులో చదువుతున్న గుగులోతు ప్రియా దేశానికి బంగారు పతక గౌరవం.

పేదరికాన్ని జయించిన టైక్వాండో ఛాంపియన్‌జిల్లా యువతకు ప్రేరణ కొరవి మండలం సుదనపల్లి జాటోత్ తండాకు చెందిన ఉపేందర్ కూతురు గుగులోతుప్రియాఒడిశాలోనిర్వహించినఈఎంఆర్ఎస్ 4వ టైక్వాండో జాతీయ క్రీడల్లో అద్భుత ప్రతిభ కనబర్చి బంగారు పతకాన్ని సాధించడంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది.

కఠిన పోటీల నడుమ దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులను వెనక్కు నెట్టి ప్రియా విజేతగా నిలవడం విశేషం. ఈ విజయాన్ని



పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యనిర్వాహకులు రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గుగులోతు ప్రియా ఘనంగా ప్రశంసా పత్రాన్ని స్వీకరించింది. కురవి మండలం ఏకలవ్య గురుకులంలో 7వ తరగతి చదువుతున్న గుగులోతు ప్రియాపేదకుటుంబంలోజన్మించినప్పటికీసంకల్పంతో ముందుకుసాగుతూమంచిపేరునుసంపాదించుకుంది. చిన్నప్పటి నుంచి క్రీడల పట్ల ఆసక్తి, ప్రతిరోజూ క్రమపద్ధతిగా శిక్షణ, కోచ్‌ల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల మద్దతు ఆమె జీవితాన్ని మార్చేశాయి. ఆర్థిక పరిస్థితుల్లో కూడా క్రీడా సామగ్రి కోసం కష్టపడి తన ప్రతిభతో అవకాశాలను సృష్టించుకుంది. తన విజయంపై స్పందించిన ప్రియా “గ్రామం పేరు రాష్ట్రం–దేశం తెలుసుకోవాలని నా కల. కష్టపడి శిక్షణ తీసుకుంటే ఏదైనా సాధ్యమే అని నిరూపించాలనుకున్నాను. భవిష్యత్తులో అంతర్జాతీయ టైక్వాండో పోటీల్లో పాల్గొని దేశానికి బంగారు పతకం తేవాలని సంకల్పించాను” అని తెలిపింది. గుగులోతు ప్రియా ఇంటికి, గ్రామానికి, మండలానికి ఈ విజయం గర్వకారణమైంది.

పాఠశాల సిబ్బంది ఆమెకు ఘన స్వాగతం పలికారు. బంగారు పతకంతో తెలంగాణ పేరు వెలిగించిన ప్రియాకి జిల్లా మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

## ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేయండి :-సీపీఐ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్






**జనసముద్రంన్యూస్: లక్షెట్టిపేట:నవంబర్ 22:**

డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ ) 100 ఏండ్ల భారీ బహిరంగ సభను మేధావులు, విద్యావంతులు,అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేశాయని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం మావోయిస్టు లతో చర్చలు జరుపకుండా బూటకపు ఎన్ కౌంటర్ లతో మరణాహోమాన్ని సృష్టిస్తుందన్నారు.

మావోయిస్టు ల పట్ల కేంద్రం వైఖరిని సీపీఐ ఖండిస్తున్నట్లు తెలిపారు. దేశంలో పేదరికం, నిరుద్యోగ సమస్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి కాలం గడుపుతోందని విమర్శలు గుప్పించారు.

దోపిడీ, పెట్టుబడి దారి విధానాలకు సీపీఐ వ్యతిరేకమని వివరించారు.ఖమ్మం బహిరంగ సభకు అన్ని మండలాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ప్రపంచంలోని పలు దేశాల నుంచి మేధావులు ఈ సభకు హాజరవుతున్నట్లు వెల్లడించారు.

అనంతరం పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులైన పలువురికికండువాలుకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశం లో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి వనం సత్యం, సీపీఐ మండల కార్యదర్శి మేదరి దేవవరం,నాయకులు అవునూరి వెంకటేష్, స్వామి, వాణీ, బన్నీ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# భక్తులతో పోటెత్తిన చిన్న వెంకన్న ఆలయం.

జనసముద్రం న్యూస్ నవంబర్ 22

ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గోవిందనామాలతో శ్రీవారి క్షేత్ర ఆలయ ప్రాంగణం శనివారం మార్మోగింది.

ఆలయానికి తెల్లవారుజాము నుంచే భక్తులు రాకతో భక్తుల రద్దీ పెరిగింది. వేలాదిమంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు.

దాంతో క్షేత్ర పరిసరాలు భక్తులతో సందడిగా మారింది. ఆలయ తూర్పు రాజగోపురం ప్రాంతం ,అవినేటి మండపం, వైకుంఠ క్యూ కాంప్లెక్స్, దర్శనం క్యూ లైన్లు, ప్రసాదం టికెట్లు కౌంటర్లు, కళ్యాణకట్ట, ఉచిత ప్రసాద వితరణ క్యూలైన్లు,నిత్య అన్నదానం భక్తులతో పోటెత్తాయి. స్వామివారి నిత్య కళ్యాణం లో 83 జంటలు పాల్గొన్నారు. భక్తులు గోవిందా నామస్మరణలతో ఆలయ పరిసరాలు శోభను సంతరించుకున్నాయి.

రాత్రి వరకు క్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగింది.. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ వి సత్యనారాయణ మూర్తి అన్ని విభాగాల్లో పర్యవేక్షిస్తూ భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇంజనీరింగ్ అధికారులు భక్తులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశారు.

# గోసల శేఖర్ అంత్యక్రియల కు 5000 ఆర్థిక సాయం అందించిన ఎస్ ఎండి షఫీ నాయక్



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 22

లక్కిరెడ్డి పల్లె టౌన్ నందు బాలాజీ నగర్ కు చెందిన గోసల శేఖర్ గుండె పోటు తో మరణించిన విషయం తెలిసి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించి అంత్యక్రియలకు తన వంత 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ ఎండి షఫీ నాయక్

ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు శేఖర్ బంధుమిత్రులు పాల్గొన్నారు

# చెట్టును ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా నవంబర్ 22 ద్వారకాతిరుమల.

విజయవాడ నుంచి ద్వారకాతిరుమలకు వస్తున్న ఏలూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సూర్యచంద్రరావు పేట వద్ద అదుపుతప్పి రోడ్డు పక్కన పొలాల్లో ఉన్న కొబ్బరి చెట్టును ఢీ కొట్టింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో సుమారు 50 మందికి పైగా ప్రయాణికులు ఉన్నారు.

అయితే ఎవరికీ ఏమీ కాలేదు స్థానికులు ప్రయాణికులను అత్యవసర ద్వారం నుంచి బయటకు తీసుకొచ్చారు. కారుని తప్పించే క్రమంలో ఈ బస్సు ప్రమాదం జరిగిందని ప్రయాణికులు తెలిపారు.



అత్యవసర ద్వారం నుండి బయటికి వస్తున్న ప్రయాణికులు.

# సీటీఎం లో సావిత్రమ్మను హత్య చేసిన హంతకుడు అరెస్ట్





జనసముద్రం న్యూస్, మదనపల్లి, నవంబర్ 22:-

మదనపల్లి సీటీఎం క్రాస్ వద్ద సావిత్రమ్మ16న దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. హత్య కేసులో డిఎస్పీ మహేంద్ర నిందితుని అరెస్టు వివరాలు శనివారం వెల్లడించారు. సావిత్రమ్మ భర్త ఐదేళ్ల క్రితం చనిపోవడంతో వీధి నాటకాలకు వెళ్లి డ్యాన్సులు వేస్తూ కాలం వెలదీసేది.

ఈ క్రమంలో చిన్నాయుని చెరువుపల్లెకు చెందిన సావిత్రమ్మ ప్రియుడు మేస్త్రీ బి.మంజునాథ(42) ఆమెపై అనుమానంతో టవల్ తో గొంతు బిగించి చంపాడని డిఎస్పీ తెలిపారు.



# రాజ గోపుర శిఖర ప్రతిష్ట మహోత్సవాలు.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా నవంబర్ 22 ద్వారకాతిరుమల.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన క్షేత్ర పాలకునిగా విరాజిల్లుతున్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో నూతన రాజగోపుర శిఖర ప్రతిష్ట మహెూత్సవాలు రెండవ రోజు శనివారం యాగశాలలో గణపతి పూజ నిర్వహించి పుణ్యాహవాచన ,పంచగవ్యం, గ్రామ ప్రదక్షిణ పరిహారణ, వాస్తు పూజ, వాస్తు హెూమం, వాస్తు బలి, పర్యగ్నికరణ, జలాధివాసం, క్షీరాధివాసం, నీరాజన, ముస్తాపుష్పములు, తీర్థ ప్రసాద వినియోగం కార్యక్రమాలు నిర్వహించారు.సాయంత్రం ధాన్యాధివాసం, శాంతి కుంభ స్థాపన, యాగ శాలార్చన, ఆదివాసాంగ హెూమములు, శాంతి హెూమం ,దిశా హెూమం, తత్వాను సంధాన హెూమం, అంగ, కళా హెూమాలు, శ్రీ సూక్తా, దుర్గా సుక్త, శీతల మూల మస్త్ర హెూమములు, పంచ శయ్యాధివాసం, వస్త్ర పుష్పాదివాసములు, చతుర్వేద స్వస్తి, కార్యక్రమాలను శాస్త్రోక్తంగా జరిపించారు.





# పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్గా ఎన్నికైన మధుబాబు కి హార్థిక శుభాకాంక్షలు తెలిపిన పచ్చిపాల అనురాధ

జనసముద్రంన్యూస్,, మాచర్ల, నవంబర్ 22

పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా ఎన్నికైనందుకు చిరుమామిళ్ళ మధుబాబు కి పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని పదో వార్డు టీడీపీ మహిళా నాయకురాలు పచ్చిపాల అనురాధ తన హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.

# కారంపూడి లో పౌరుషాలకు వీర తిలకం దిద్దిన కోడిపోరు..!

- రక్తికట్టిన చిట్టిమల్లు, సివంగి పోరాటం..!
- నాలుగవ రోజు ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీ లావు, ఎమ్మెల్యేలు జూలకంటి, కొమ్మాలపాటి

జనసముద్రంన్యూస్, కారంపూడి, నవంబర్ 22 :

పల్నాటి పౌరుషాలకు కోడిపోరు వీర తిలకందిద్దిన వేళా.. చిట్టిమల్లు, సివండి డేగ లు పోరు సలిపాయి. శనివారం పల్నాడు జిల్లా కారంపూడి లో జరిగుతున్న వీరులమహెూత్సవంనాల్గవరోజును పురస్కరించుకొని కోడిపోరు ఘట్టంలో ముఖ్య అతిథిలుగా నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు, టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉత్సవాలకు విచ్చేసిన ముఖ్య అతిథులకు స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సాదరంగా స్వాగతం పలికారు. టీడీపీ యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి సారథ్యంలో కూటమి పార్టీ శ్రేణులు గజమాలతోస్వాగతంపలికి..,భారీద్విచక్రవాహనాలతో ర్యాలీ చేశారు. జయజయ ధ్వానాలు, డీజే మోతలు నడుమ పురవీధుల్లో సాగిన ర్యాలీ వీరుల దేవాలయం వరకు సాగింది. అనంతరం ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిథులను ఆలయంలోకి తొడ్కొని పోయి



కొణతాలను చూపి.., అలనాటి యుద్ధ ఘట్టాలను వివరించారు.

ఆ తరువాత ఆలయం వెలుపల భాగంలో ఏర్పాటు చేసిన కోడిపోరు ఉత్సవంలో పాల్గొన్నారు. బరిలో మాచర్ల రాజ్యం తరుపున పల్నాటి బ్రహ్మనాయుడు వేషధారణలో పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ,ఎంపీ లావు,ఎమ్మెల్యేజూలకంటి, కొమ్మాలపాటిలు చిట్టిమల్లు కోడితో పోరుకు సిద్ధపడగా.., గురజాల రాజ్యం



తరుపున నాగమ్మ వేషధారిణిగా ఆచారవంతునితో కలిసి సినీ నిర్మాత బండ్ల గణేష్, డాక్టర్ వున్నం మల్లిఖార్జునరావు, యాగంటి మల్లిఖార్జునరావు లు సివంగి డేగతో పోరుకు దిగారు.

వీర విద్యావస్తులు వీరగాథలు ఆలపిస్తుండగా.., సాంప్రదాయ కోడిపోరు ఆద్యంతం అలనాటి ప్రాచీన వైభవం స్పృశించింది. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోడిపోరు ఉత్సవానికి విచ్చేసిన ముఖ్య అతిథులు

**నర్సరావుపేట ఎంపీ శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయలు, టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి, ఎమ్మెల్యే జూలకంటి ప్రెస్ మీట్ కామెంట్స్**



జనసముద్రంన్యూస్, కారంపూడి, నవంబర్ 22

ఎంపీ లావు కామెంట్స్...

శతాబ్దాల చరిత్ర పలనాటి చరిత్ర . అలనాటి సమానత్వాన్ని తెలిపేవే వీరుల మహెూత్సవంలోని ఘట్టాలు. గతంలో ఉన్న ఘర్షణ వాతావరణం నుంచిఘనంగాఅభివృద్ధివైపుపల్నాడుపురోగమిస్తుంది. పర్యావరణ అనుమతులు రాగానే వరికిపూడిశెల పనులు ప్రారంభమవుతాయి. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా జల్ జీవన్ మిషన్ పనులకు శంకుస్థాపనతో నిర్మాణానికి అడుగులు పడతాయి.

రాష్ట్ర, జాతీయ రోడ్ల అనుసంధానంతోనే అభివృద్ధి పరుగులు పెడుతుంది. పల్నాడు జిల్లా పరిధిలో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా పరిశ్రమలను ఆహ్వానిస్తాం.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పల్నాడు శరవేగంగా ప్రగతిని సాధిస్తుంది : టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మలపాటి కామెంట్స్..

పల్నాడు అంటే సమానత్వపు చరిత్ర , ప్రాచీన చరిత్రను తెలిపేవే వీరుల ఉత్సవాలు, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాయలసీమలో, ఎమ్మెల్యే జూలకంటి సారధ్యంలో మాచర్ల లో ఫ్యాక్షన్ సమిసిపోతుంది. జగన్ రెడ్డి కనుసన్నల్లో గ్రామాల్లో అలజడులు సృష్టించేందుకే వైసీపీ పనిచేస్తుంది. అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది.

**వైసిపి అసాంఘిక శక్తితో అభివృద్ధి శూన్యం : మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి**

**జూలకంటి బ్రహ్మానందరెడ్డి కామెంట్స్...**

ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృపంలో పల్నాడు ప్రాచీన వైభవానికి పునర్నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. సాంస్కృతిక సంపద కాపాడే దిశగా వీరులాలయాన్ని అభివృద్ధి చేస్తాం, మాచర్ల శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం,

వీర్ల దేవాలయం ప్రాంగణంలో వచ్చే ఏడాది నాటికి వసతి గృహాలను నిర్మిస్తాం అని అన్నారు. ఈ ప్రెస్ మీట్ లో వున్నం మల్లిఖార్జునరావు, మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ మదార్ సాహెబ్ కూడా ఉన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య హెల్త్ సెంటర్ ప్రారంభించిన ఎంపీ చామల ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎంపీ చామల కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఘనంగా సన్మానం.

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

భువనగిరి నియోజకవర్గంలోని బీబీనగర్ మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని స్థానిక శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారితో కలిసి భువనగిరి పార్లమెంట్ సభ్యులుచాపలకిరణ్ కుమార్ రెడ్డి ప్రారంభించటం జరిగింది .

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేస్తుందని ఒక్కొక్క నియోజకవర్గానికి సుమారు1000 కోట్ల పైగా ప్రతి నియోజకవర్గానికి అందించిన ఘనత రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అయినా ఉచిత బస్సు 500 కు గ్యాస్ బండ 200 యూనిట్లు ఉచిత కరెంట్ రేషన్ కార్డులుసన్న సన్నబియ్యం 200 కోట్లతోటి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అదేవిధంగా సాగునీటి తాగునీటి కాలువలు కోసం నిధులు సీఎం రిలీఫ్ ఫండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలను



కోటీశ్వరులు చేయడం లక్ష్యంగా కాంగ్రెస్ సర్కార్ పెట్రోల్ బంకులు బస్సులు వడ్డీ లేని రుణాలు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలు ఆడపడుచులను గౌరవించుకునే విధంగా ప్రతి స్కీములో మహిళలను ప్రోత్సహిస్తూ అదే విద్యార్థులకు విద్య కోసం ఇందిరమ్మ ఇండ్లు నియోజకవర్గానికి రేషన్ కార్డు స్థానిక సంస్థలు ఎన్నికలు వస్తున్న వేల కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఎన్నికల సన్నద్ధమై చేసిన సంక్షేమ పథకాలు ప్రజలలో వివరిస్తూ ప్రజలను



చైతన్యవంతులను చేసి రానున్న స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ అభిమానులను కార్యకర్తలు గెలిచే విధంగా కృషి చేయాలని ప్రజలందరూ అభివృద్ధి చూసి సహకరించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం భద్రాచలం జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ ఎలిమినేటి కృష్ణారెడ్డి పిట్టల బాలరాజు పాల్గొని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పడిగల ప్రదీప్ దాసరిమధుగారినిఘనంగా సన్మానించడం జరిగింది.

# టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోష పతి తక్షణమే లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్

జనసముద్రం న్యూస్ నవంబర్ 23:

సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి హుజూర్ నగర్ తక్షణమే నాలుగు లేబర్ కోడ్ లని రద్దు చేయాలని అమలు చేయడానికి వీలు లేదని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి తీవ్రంగా వ్యతిరేకించినారు

హుజూర్నగర్ లో కార్మికులతో మాట్లాడుతూ 29 కార్మికచట్టాలనురద్దుచేసినమోడీసర్కార్పెట్టుబడిదారు లకి కార్పొరేట్లకు ఊడిగం చేసేలా లేబర్ కోడులను తీసుకువచ్చిందని దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ నామని అన్నారు

భారతదేశంలో కార్మిక వర్గం సుదీర్ఘకాలం అనేక పోరాటాలు త్యాగాల ద్వారా ఆందోళన ద్వారా పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలగర్భంలో కలిసిపోయి ఐదేళ్లుగా ఈ చట్టాన్ని చేయాలని చూస్తున్న మోడీ ప్రభుత్వం ఇప్పటివరకు కార్మికుల సుధీర్ క పోరాటాలు అనేక ఉద్యమాలు దేశవ్యాప్త సమ్మెలో చేస్తున్న సందర్భంగా వెనకడుగు వేస్తూ వచ్చిందని బీహార్ ఎన్నికల కుటమితో



అత్యధిక మెజార్టీతో గెలవడంతో కేంద్రంలో కార్పొరేటర్అనుకూలవిధానాల అమలుచే వేగవంతం దానిలో భాగంగానే జరుగుతుందీని కారణం షాక్ చెప్పి శుక్రవారం కేంద్ర ప్రభుత్వం అమలకు జారీ చేసిందని తక్షణమే ఈ లేబర్ కూడా అమలులోకి వస్తేఅని కేంద్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది ఏకపక్ష నిర్ణయం. సరైనది కాదని కార్మిక సంఘాలతో చర్చించలేదని కార్మిక వ్యతిరేక యాజమాన్యం అనుకూల కార్మిక కోడ్లను గుడ్డిగా ఏకపక్షంగా అమలు చేయటానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని కార్మికులను స్వతంత్రం వచ్చిన దగ్గరనుంచి ఏ ప్రభుత్వం చేయలేని బిజెపి ప్రభుత్వం పెట్టుబడి దారి చేతుల్లో ఉందని అన్నారు కార్మికులు ఉద్యోగ భద్రత లేదని ఈ కోడు ద్వారా 300 మంది వరకు కార్మికులున్న పరిశ్రమసంస్థల్లో వారు తొలగింపు పై ఎలాంటి నియంత్రలు లేవని ఫలితంగా పర్మిట్ ఉద్యోగాలు కంటే ఒప్పంద కాంట్రాక్టు ఉద్యోగాలు మరింత పెరిగి అవకాశాలు ఉందనిఉద్యోగం నుంచి ఎలాంటి నోట్స్ ఇవ్వకుండా తొలగించే అధికారం యాజమాన్యాల పొందని ఇలాగా అనేక రకాల చూసిన కార్మిక ఉద్యోగులకు నష్టదాయకమ రద్దు చేయాలని రోష పతి డిమాండ్ చేస్తున్నారు ఈ కార్యక్రమంలో వెంకన్న ఆజాద్ శ్రీను రామయ్య తదితరులు పాల్గొన్నారు

## వందేమాతరం గీతానికి 150 సంవత్సరాల వేడుకలో పాల్గొన్న అందెల

**మహేశ్వరం, నవంబర్ 22,జనసముద్రం న్యూస్:**
వందేమాతరం జాతీయ గీతం 150 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా భారతీయ జనతా రాష్ట్రశాఖపిలుపుమేరకుమహేశ్వరంనియోజకవర్గం లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మహేశ్వరం మండల అధ్యక్షులు యాదీష్ ఆధ్వర్యంలో మహేశ్వరం మండలంలోని మన్సాన్ పల్లి చౌరస్తాలో వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులతోవందేమాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించే కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ వందేమాతరం గీతం భారత స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణనిచ్చిన మహోగ్ర గీతం అని 150 ఏళ్ల తర్వాత కూడా అదే స్ఫూర్తిని నేటి యువతలో నింపే శక్తి దీనిలో ఉందని ఆయన కొనియాడారు.



జాతీయత,దేశభక్తిభావాలను బలోపేతం చేయడానికి బీజేపీ ప్రతిస్థాయిలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తోందని ఆయన పేర్కొన్నారు.

కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పాఠశాల యాజమాన్యానికి,అధ్యాపకులను,పాల్గొన్నవిద్యార్థుల ను హాయ్ అన్న ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ కుండె వెంకటేష్, ప్రధాన కార్యదర్శులు వనంపల్లి శ్రవణ్, ఉపేందర్, మునావత్ దేవేందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్లేష్ యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## నా భూమిని కాపాడండి.

**- పట్టా ఉన్న నా భూమిని కొంతమంది ఆక్రమించుకోవాలని చూస్తున్నారు..**
**- డిప్యూటీ సీఎం కు మొరపెట్టుకున్న జానకిపురం గ్రామానికి చెందిన బల్లెపోగు నరసమ్మ..**
**- వెంటనే అధికారులను ఆదేశించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..**

**బోనకల్, ఖమ్మం జిల్లా,**
**జనసముద్రం న్యూస్ ప్రతినిధి, నవంబర్ 22:**
మండలం జానకిపురం గ్రామానికి చెందిన బల్లెపోగు నరసమ్మ భర్త నాగేశ్వరరావు కి చెందిన పెద్ద బీరవల్లి రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 382, 383, 384 లో ఎకరం 20 కుంటల భూమి ఉంది, దీనికి సంబంధించిన అన్ని ప్రభుత్వ డాక్యుమెంట్స్ తెలంగాణ పాస్ బుక్ ఉన్నాయని. అయితే జానకిపురం గ్రామానికి చెందిన కొంతమందివ్యక్తులు నా భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆవేదన చెందుతూ శనివారం



బోనకల్లు మండలంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ని కలిసి నా భూమిని కాపాడండి అంటూ వేడుకొంది. వెంటనే డిప్యూటీ సీఎం భట్టి స్పందించి అధికారులను ఆదేశించారు.

పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి నరసమ్మకు న్యాయం చేయాలనిఅక్కడున్నరెవిన్యూ అధికారులకు ఆదేశించారు.



## శ్రీ వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి విరాళం

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా నవంబర్ 22 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి శనివారం ఉదయం కృష్ణాజిల్లా వాస్తవ్యులు టి కృష్ణ కుమార్ దంపతులు 1,00,116/-రూపాయలు ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దాతలకి దేవస్థానం సూపర్నెంట్ హయగ్రీవ చార్యులు విరాళం బ్రాండు ను అందజేసి దాత కుటుంబానికి స్వామివారి ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు.

## రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను చెత్తను తొలగించిన మోడీ వెంకటేశ్వర్లు

**దొనకొండ నవంబర్ 22 జనసముద్రం న్యూస్ :**
మండల కేంద్రంలో స్థానిక ఎర్రబాలెంలో ఎర్రబాలెం ఎస్సీ కాలనీలో మరియు బాధాపురంలో మోడీ వెంకటేశ్వర్లు పలువురు నాయకుల ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన వర్షాలకు చిల్లకంప విపరీతంగా పెరిగి దారులు మూసుకుపోవటంతో జంగిల్ క్లియర్ లో భాగంగా గత రెండు రోజులు నుంచి జెసిబి సహాయంతో ప్రజలకు సౌకర్యార్థంపిచ్చికంపరోడ్లకిఇరువైపులా పేరుకుపోయినటువంటి చెత్తాచెదారం పిచ్చి మొక్కలు తొలగించి వారికి రహదారి క్లియర్ చేయడమైనది



ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మోడీ వెంకటేశ్వర్లు ని అభినందనలతో హర్షం వ్యక్తపరిచారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం చలికాలం ప్రభావం వల్ల తెల్లవారుజామున మంచు కురుస్తున్న నేపథ్యంలో రోడ్లపై ప్రమాదాలు జరగవచ్చునని పలు జాగ్రత్తలు చెప్పుకొచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ మాజీ అధ్యక్షుడు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు మోడీ వెంకటేశ్వర్లు షేక్ ఫయాజ్ కుందుర్తి లక్ష్మణ్ గుడిమెట్ల బాలకోటయ్య బత్తుల వెంకటసుబ్బయ్య గుడిమెట్ల ఇస్సాకు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది

## మండల పోలీస్ స్టేషన్‌లో 24న వాహనాల వేలం

**జనసముద్రం న్యూస్ చిలమత్తూరు నవంబర్ 22**
చిలమత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను వేలంపాట ద్వారా విక్రయించనున్నట్లు ఎస్ ఐ మునీర్ అహమద్ తెలిపారు.అనంతపురం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ నెల 24వ తేదీ(సోమవారం) ఉదయం 10 గంటలకు పోలీస్ స్టేషన్‌లో వేలం నిర్వహించనున్నారు.

వేలంలో మోటార్‌సైకిళ్లు -22,కార్లు - 5, ఆటోలు-2వాహనాలు ఉండనున్నాయి.

వేలంపాటలో పాల్గొనదలచిన వారు ఆధార్ కార్డు లేదా పాన్ కార్డు జిరాక్స్ కాపీతో పాటు,వేలంపాట జరిగే రోజు రూ. 3,000 చెల్లించి టోకెన్ పొందాల్సి ఉంటుందని పోలీసులు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు సమయానికి హాజరై వేలంపాటలో పాల్గొనాలని అధికారులు సూచించారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram